Regd. No. HNL. 16 13.8.1993 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 64 సంచిక: 33 విడిప్రతి: రు. 2.00 లు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

జమీన్‌రైతు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

ఇటు వైఎస్, అటు ఎన్టీఆర్ వత్తిడి చేస్తున్నారు!

మైసూరా పదవికి ముప్పు!

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. శివారెడ్డి హత్య కేసుకు సంబంధించినంత వరకు అయినప్పటికీ రాష్ట్ర హోంమంత్రి డాక్టర్ ఎమ్.వి. మైసూరా రెడ్డి పదవికి గండంగా తయారైంది. గత శుక్రవారం నాడు శాసన సభలో తనకు రక్షణ కల్పించాలని తన ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులున్నాయని పి. శివారెడ్డి స్వయంగా మొరపెట్టుకున్న 24 గంటలకే జూబిలీహిల్స్‌లో హత్యకు గురికావడం వల్ల హోం మంత్రి రాజీనామా పై ఒత్తిడి పెరిగింది. కడప జిల్లా రాజకీయాల్లో శివారెడ్డికి, మైసూరా రెడ్డి వర్గీయులకు మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఈ నేపథ్యంలో శివారెడ్డి తెలుగుదేశం ఎమ్మెల్యే అయినప్పటికీ జిల్లా రాజకీయ వేదికపై ఆయన మైసూరా రెడ్డి ప్రత్యర్థి అయిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డితో సత్సంబంధాలు పెంచుకున్నారు. దీని వల్ల తనకు రక్షణ కల్పించేందుకు మైసూరా రెడ్డి వెనకాడుతున్నారని శివారెడ్డి పలుమార్లు ఆరోపించి వున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగినా శివారెడ్డి రక్షణ ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చేది. అదే మాదిరిగా ప్రస్తుత సమావేశాల్లో కూడా శివారెడ్డి రక్షణ విషయమై సభ దద్దరిల్లింది. జిల్లాలో మాట అటుంచి రాజధాని నగరంలో సైతం తనకు భద్రత కరువైందని శివారెడ్డి సభలో కన్నీరు పెట్టుకున్నప్పుడు ప్రతి పక్షీయులతో పాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం చలించి పోయారు. అయినప్పటికీ హోంమంత్రి నుంచి ప్రతిస్పందన లేక పోవడంతో స్పీకర్ స్వయంగా జోక్యం చేసుకొని శివారెడ్డికి తక్షణం భద్రత కల్పించాల్సిందిగా ఆదేశించారు. అప్పటికైనా తగు చర్యలు తీసుకొని వుంటే హోం మంత్రి పైన, ప్రభుత్వం పైన మచ్చ వుండేది కాదు. నిబంధనల ప్రకారం శివారెడ్డికి భద్రత కల్పించాలని కడప జిల్లా పోలీసు ప్రభుత్వం సూచించలేదంటూ

మిగతా 10 పేజీలో

చిరంజీవి వచ్చేస్తున్నాడు!

మండల్ కమిషన్ నినాదంతో ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. రాష్ట్రంలో రాజకీయాధికారాన్ని కేవలం రెండు అగ్ర కులాలు మాత్రమే చెలాయిస్తున్న ఆనవాయితీకి వ్యతిరేకంగా వెనుకబడిన తరగతులు, హరిజన, గిరిజన,మైనారిటీ వర్గాల సమైక్య వేదికగా ఒక ప్రాంతీయ పార్టీకి శ్రీకారం చుట్టాలని చిరంజీవి భావిస్తున్నారు. కొంత కాలంగా చిరంజీవి ప్రాంతీయ పార్టీ పెడ్తారన్న వార్తలు అటు తెలుగుదేశంలోనూ, ఇటు కాంగ్రెస్‌లోను కలవరం కలిగిస్తున్నాయి. యువతరంలో చిరంజీవి కున్న గ్లామర్ ప్రాంతీయ పార్టీకి పెట్టని కోటలా వుంటుందన్న విషయం ఉభయ పార్టీల పెద్దలూ అంగీకరిస్తున్నారు. అందుకే చిరంజీవిని ప్రాంతీయ పార్టీకి జోలికి పోకుండా తమ పార్టీలోకి లాక్కునేందుకు అటు కాంగ్రెస్, ఇటు టి.డి.పి. నాయకులు విఫల యత్నం చేశారు. ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డితో పాటు, కేంద్రమంత్రి రంగయ్య నాయుడు ప్రభృతులు కాంగ్రెస్ పార్టీ తరఫున చిరంజీవితో రాయబారం నడిపారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చిరంజీవి నో అన్నట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ తరఫున ఆ పార్టీ అధినేత శ్రీ రామారావు స్వయంగా చిరంజీవిని పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల అమెరికాలో జరిగిన తానా తెలుగు మహాసభలకు హాజరైన సందర్భంగా రామారావు చొరవ తీసుకొని

అగ్రకులాలకు వ్యతిరేకంగా, మండల్ నినాదంతో ప్రాంతీయ పార్టీ ఏర్పాటుకు త్వరలో శ్రీకారం!

చిరంజీవితో మాట్లాడారట. సినిమా నటులంతా ఒక్కటే అన్న అభిప్రాయంతో తెలుగుదేశంను బలపర్చేందుకు తమ పార్టీలోకి రావల్సిందిగా ఎన్టీఆర్ కోరినట్లు తెలిసింది. అయితే చిరంజీవి మాత్రం స్పందించకుండా చూద్దాం అన్నారట. అమెరికా నుంచి తిరిగి వచ్చాక చిరంజీవి తన సన్నిహితులతో చర్చించి ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసే ప్రతిపాదనకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట.

రాష్ట్రంలో రెడ్లు, కమ్మ కులస్తుల కంటే అత్యధిక సంఖ్యలో వున్న కాపులు, హరిజన, గిరిజన మైనారిటీ వర్గాలను కూడ గట్టుకునేందుకు గల మార్గాలను అన్వేషించే కార్యక్రమం మొదలైంది. కాపులను బిసి.ల్లో చేర్చాల్సిందిగా కొంత కాలంగా వినిపిస్తున్న డిమాండ్ ప్రాంతీయ పార్టీ ఆశయాల్లో ఒకటి కాగా, మొత్తం బిసిలకు ప్రయోజనం చేకూర్చే మండల్ కమిషన్ సిఫార్సులు అమలు జరపాలన్న నినాదం ప్రధానంగా వుంటుంది. పై వర్గాల్లో, ప్రజల్లో పలుకుబడి వున్న నాయకుల జాబితాలు కూడా సిద్ధమవు తున్నాయి. ఇప్పటికే లక్షన్నర మంది చిన్నా చితక నాయకులు చిరంజీవికి మద్దతు ఇస్తామంటూ రాష్ట్రం నలుమూలల నుంచి ఉత్తరాలు రాశారు. చిరంజీవి కూడా రాజధానిలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులను కలుసుకొని ప్రాంతీయ పార్టీ ఏర్పాటు విషయమై చర్చించారు. ఊపిరి పోసుకుంటున్న ప్రాంతీయ పార్టీ ఆలోచనలకు ఈ ఏడాది డిసెంబర్‌లో ఒక రూపం ఇవ్వాలని చిరంజీవి భావిస్తున్నారు. సాధారణ ఎన్నికలకు మరో ఏడాదిన్నర కాలం వ్యవధి వున్న కారణంగా ఇప్పటినుండే ప్రాంతీయ పార్టీని పెట్టి గందరగోళం పడేకంటే ఎన్నికలు ఏడెనిమిది నెలల్లో ఉన్నప్పుడు ఒక్కసారిగా ప్రాంతీయ పార్టీ పెడ్తే ఊపు వస్తుందని చిరంజీవి భావిస్తున్నారు. గతంలో ఎన్టీఆర్ కూడా ఎన్నికలకు 9 నెలల ముందుగా ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసి విజయం సాధించిన ఒరవడిలోనే తాను కూడా జాక్‌పాట్ కొట్టాలని చిరంజీవి భావిస్తున్నారు. ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల్లో వున్న పలువురు ఎమ్మెల్యేలు, చిరంజీవి ప్రాంతీయ పార్టీలో చేరేందుకు తలూపారట.

వేమారెడ్డి పదవి సార్థకమైంది!

కోఆపరేటివ్ బ్యాంకు దివాలా తప్పించుకొన్నది!

వేమారెడ్డి రామచంద్రా రెడ్డి గారు పదవీకాలంలో మహోన్నత విజయాలు అయ్యింది. ఆయన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్ష పదవి స్వీకరించే నాటికి దివాలా తీసి , చిన్న బ్యాంకును మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు. బాకీ దార్ల కోసం జిల్లాలోని గ్రామ గ్రామాన తిరిగి పాదం కార్డ వాపొచ్చింది. తిరిగిన వారంతా జరిపి విస్తారమైన ఎత్తి పొడిచినా కష్టపడి. తిట్లు తిని. సిబ్బందిని దాని వంపాని పెద్ద ఈ ఏడాది 180 లక్షల రూపాయల అప్పులు వసూలు చేసి విమర్శకుల నోళ్లు మూయించారు. తన విజయాలను 8 తేది బ్యాంకు కార్యాలయంలో విలేఖరులకు వివరించారు. గత సంవత్సరం 667 లక్షల రూపాయల 'ఫిక్స్‌డ్' సేకరణ లక్ష్యంగా పెట్టుకుంటే 789 లక్షలు సేకరించారు. ఈ ఏడాది దీర్ఘ కాలిక రుణాలు పది కోట్లుగా నిర్ణయించి ఇప్పటికే 1.21 కోట్లు ఇచ్చారు. అదే విధంగా 6.85 కోట్ల రూపాయల స్వల్ప కాలిక రుణాలిచ్చారు. రికార్డు స్థాయిలో అప్పులను యాభై శాతం వసూలు చేయడంలో కొన్ని చోట్ల పోలీసులను కూడా వినియోగించాల్సి వచ్చిందన్నారాయన. ఇదే గాక అప్పు ఎగ్గొంటటేవి పెద్దల పేర్లు పేపర్లలో ప్రకటిస్తామంటే భయపడి కట్టేస్తారని చెప్పారు. వసూలు చేసినదంతా రాష్ట్ర సహకార బ్యాంకు అప్పులు తీర్చేందుకు జమచేశారట.

రుణాల వసూళ్ల పరిస్థితి మెరుగు పరిచేందుకు కృషి చేసిన బ్యాంకు సిబ్బందికి ఇళ్లు కట్టుకొనేందుకు తక్కువ వడ్డీతో లక్షా యాభై వేల రూపాయల రుణ సదుపాయం కల్పిస్తామని, నూరు శాతం వసూలు చేసిన సంఘానికి పది వేల రూపాయల బహుమతి ఇచ్చి అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తామని చెప్పారు. వివిధ రుణాల వసూళ్లలో ఈ యేడు కోట, గూడూరు, వాకాడు మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్లు చెప్పారు. సమావేశంలో అధ్యక్షునితో పాటు బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ. నాగేశ్వర రావు కూడా వుండి వివరాలు చెప్పారు.

నెల్లూరు సంగతులు

వైద్యుల నిరసన

వైద్యులను వినియోగదార్ల సంఘం పరిధిలోనికి చేర్చడం, వృత్తి పరమైన సేవలో నిర్లక్ష్యంగా ప్రవర్తించే డాక్టర్లకు లక్షల కొలది జరిమానా విధించే వీలు ఏర్పడడం జాతీయ డాక్టర్ల సంఘానికి ఆగ్రహం తెప్పించి పట్టింది. ఆ సంఘం పిలుపు మేరకు నెల్లూరు డాక్టర్లు 7 తేది నిరసన ప్రదర్శన జరిపారు. కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం గుమిగూడిన డాక్టర్ల బృందాన్ని వుద్దేశించి సంఘ కార్యదర్శి డాక్టర్ జయచంద్ర మాట్లాడారు. సమస్యను ప్రభుత్వం పరిష్కరించక పోతే సెప్టెంబర్ 17 తేది దేశ వ్యాప్త సమ్మె తప్పదన్నారు. డాక్టర్ పి. మధుసూదన శాస్త్రి, డాక్టర్ పి.పి. శాస్త్రి, డాక్టర్ జి. అశోక్ దానికి గొంతు కలిపారు. నర్సింగ్ హోంలు వదలి బయటకు రాని డాక్టర్లను నడి వీధుల్లో తిప్పేటట్టు చేస్తున్నదీ కొత్త చట్టం.

యోగ క్లాసులు

బాలాజీనగర్ పాత గోద హాస్టల్ పేర్ల గల ఆనంద మార్గ ఆశ్రమంలో

కొరవ 11 పేజీలో

సణుగుడు

వృద్ధనారీ పతివ్రతః

కాసు బ్రహ్మానంద రెడ్డి గారు కాంగ్రెస్ నాయకులకు చివాట్లు పెట్టారు; దేశం కోసం ఏమీ చేయడం లేదని తప్పు పట్టారు; రాజకీయాన్ని రోజు గంటగా మార్చేస్తున్నారని నిందించారు; తిని కూర్చోవడం, కూర్చొని తినడం తప్ప మరేమీ చేయడం లేదని ఎత్తి పొడిచారు. ఏదో పెద్దాయన గదా, పెద్ద కాలువ తప్పితే సంతోషి పడతారని పసిని చెదిక ఎక్కించిన మళ్లీ తులసీదాస్ – బుద్ధి వుంటే జన్మలో మళ్లీ అటువంటి పొరపాటు చేయను కాక చేయనని చెంపలు వాయించుకునేంత వరకు తిట్టి పోశారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనం సాధించిందేముంది మహాత్మా గాంధీని చంపుకోవడం తప్ప? పదుని ఓట్లు గుద్దు కోవడం, బీరా పంద ఇచ్చి ఓటు కొనడం ప్రజా స్వామ్యమా? అధికారంలో అందరికీ వాటా వుండాలి – కాని అది కల్పించ గలుగుతున్నామా? దేశంలో ఆరు లక్షల గ్రామాల ప్రజలు తిండికి లేక అలమటిస్తున్నారు. వారికి తిండి పెట్టే మంచి రోజు వస్తుందా? ఇవన్నీ బ్రహ్మానంద రెడ్డి గారు వేసిన ప్రశ్నలే!

దెయ్యాలు వేదాలు వల్లించ గలవని చెప్తే నమ్మలేని వారికి ఇదెంత విలోక్తి. విమాసించి చూపారు బ్రహ్మానంద రెడ్డి గారు. కాసు బ్రహ్మానంద రెడ్డి అంటే ఎవరు? ఎనిమిదేళ్లు ఈ రాష్ట్రాన్ని ఏకచ్ఛత్రాధిపత్యం క్రింద పాలించిన మాజీ ముఖ్యమంత్రి; నాలుగైదేళ్లు ఢిల్లీలో కేంద్ర మంత్రిత్వాలు నెరపిన నాయకుడు; అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరించిన అదృష్టవంతుడు; కాంగ్రెస్‌ను చీల్చి పోటీ కాంగ్రెస్ పెట్టి, ప్రధానిత్వం కోసం అర్రులు చాచిన వారు; అవసాన దశలో విశ్రాంతి కోసం గవర్నర్‌గా

డోలేంద్ర

రాజభవనంలో విలాసాలను అనుభవించిన అదృష్టవంతుడు; తొంభై ఏళ్ల వయస్సులోనూ 'ఏ పదవీ రాలేదనే' చింతతో కుమిలిపోతున్న వృద్ధ నాయకుడు! రాష్ట్ర మంత్రిత్వం నుంచి కేంద్ర హోం మంత్రిత్వం వరకు తన రాజకీయ జీవితమంతా అధికారం చలాయించిన వ్యక్తి, పరిపాలనలో భాగం పంచుకున్న వ్యక్తి ప్రజలను శాసించిన వ్యక్తి, పదవులనను భవించిన వ్యక్తి ఈ రోజు వచ్చి 'పరిపాలకులు ప్రజలకేమీ చేయలేదని' నిందిస్తున్నారంటే పెద్దరికపు చాదస్తం ఆయన్ను ఆవహించిందని సానుభూతి చూపాలా?

కొరవ : పేజీలో

జమీన్‌రైతు
విచారకరం

"బాంబుల శివారెడ్డి"గా ప్రఖ్యాతి చెందిన జమ్మలమడుగు ఎమ్మెల్యే శ్రీ శివారెడ్డి దారుణ హత్యోదంతం పైన జరుగుతున్న రాజకీయ రభస చూస్తుంటే విచారం కలుగుతున్నది. శివారెడ్డి హత్య నిస్సందేహంగా ఘోరమైనది! ఒక శాసన సభ్యుణ్ని, రాజధాని నగరంలో, ముఖ్యమంత్రి ఇంటికి దగ్గరగా, ఎందరో వివిఐపిలు వారి భద్రతా సిబ్బంది సమేతంగా వున్న పెళ్లి మండపంలో చంపగల్గడం, చంపి పారిపో గల్గడం అత్యంత హేయమైన విషయం. ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల అసమర్థతను సూచిస్తున్నది దుర్ఘటన నిత్యం ప్రాణ భయంతో బెదురు బెదురుగా తిరిగే ఒక ముఠా నాయకుణ్ని రక్షించడం ప్రభుత్వ బాధ్యత కాకపోయినా – తనను చావు భయం నుంచి తప్పించమని కన్నీళ్లతో వేడుకొన్న శాసన సభ్యుడికి రక్షణ కల్పించడం మాత్రం ప్రభుత్వ బాధ్యతే! ఆ వైఫల్యానికి ప్రభుత్వం సిగ్గుపడాలి, విచారం వ్యక్తం చేయాలి!

అయితే ఈ చావు ఆధారంగా తమ పార్టీకి ప్రాణం పోసుకోవాలనే తపనతో తెలుగుదేశం పార్టీ, దాని నాయకులు ప్రవర్తిస్తున్న తీరు మాత్రం ఇంకా జుగుప్సాకరంగా వుంది. శివారెడ్డి ఎందుకు చనిపోయింది, ఎవరు చంపింది తెలుగుదేశం నాయకులందరికీ తెలుసు. జమ్మలమడుగు ప్రాంతంలో నరహంతకుడుగా పేరు పొందిన వాడు శివారెడ్డి. ఎన్నో హత్యలలో అతనికి ప్రత్యక్ష ప్రమేయం వుంది. తన విరోధులైన వారిని పాశవికంగా నరికి పారేయడం, వారి కుటుంబాలను నాశనం చేయడానికి ఇళ్లు, ఆస్తులు తగులబెట్టడం, ధ్వంసం చేయడం అందరు కడప ముఠా నాయకుల వలె శివారెడ్డికీ అలవాటు. జమ్మలమడుగు నుంచి ఆయన స్వగ్రామం గుండ్లకుంట వరకు గల 16 కిలో మీటర్ల పరిధిలో ఆయనకు వ్యతిరేకులైన వారెవరూ కనీసం తమ పొలాలను సాగు చేసుకొనేందుకూ అవకాశం ఇచ్చేవారు కాదు. వారంతా వూరు వదలి సమీప పట్టణాలకు వలస పోయారు. శివారెడ్డి కిరాతకానికి బలైన కుటుంబీకులు ఎంతో మంది ప్రతీకారం తీర్చుకోవడం కోసం చాలా కాలం నుంచి ఆయన్ను వెంటాడి, వేటాడుతున్నారు. ఇదివరకెన్నో సార్లు ఆ ప్రయత్నాలు జరిగాయి. రెండు సార్లు వారు విసిరిన బాంబుల నుంచి శివారెడ్డి త్రుటిలో తప్పించుకున్నాడు; ఇప్పుడు వాటికి బలైపోయాడు. ఈ పరిణామాలన్నీ ప్రతి తెలుగుదేశం నేతకూ తెలుసు. కాని ఏమీ తెలియనట్లు, శివారెడ్డి హత్య కేవలం ప్రభుత్వ వైఫల్యమైనట్లు, ప్రభుత్వమే శివారెడ్డిని చంపించినట్లు ఆగం చేయడంతో పాటు, దాన్నొక రాజకీయ రభసగా మార్చి, శ్రీమతి శివారెడ్డి చేత ధర్నాలు, దీక్షలు చేయించి పార్టీ స్వలాభానికి వాడుకోవడానికి ప్రయత్నించడం శవాలతో రాజకీయం చేసినట్లుంది.

11 తేది అసెంబ్లీ బయట, లోపల జరిగిన సంఘటనలు కూడా అత్యంత దురదృష్టకరమైనవి, హేయమైనవి. తెలుగు దేశం దాడి వ్యూహాన్ని ఛేదించడం కోసం అసెంబ్లీ ఆవరణనే కాక, ఆ ప్రాంతమంతటినీ యుద్ధభూమిగా మార్చారు. డిజిపి వంటి ఉన్నతాధికారి సమక్షంలో శాసన సభ్యులను అవమానించారు. పేనుకు పెత్తనమిచ్చినట్లు పోలీసుకు పరిస్థితి అప్పచెప్పడం వల్ల వారి దురహంకారానికి పరిమితి లేకుండా పోయింది. శాసన సభ గేట్ల ఎదుట మామూలు పోలీసు అధికారులు శాసన సభ్యులను అవమానించి, కార్లలో నుంచి క్రిందకు లాగి రౌడీయిజం చేసే దుస్థితికి పరిపాలన అదుపు తప్పి పోతే ఇక శాసనసభకు ఏమి గౌరవం మిగులుతుంది? శాసన సభకు విలువ, గౌరవం లేని పరిస్థితులలో ప్రజాస్వామ్యానికి అర్థమేమి వుంటుంది? రాజకీయ పరమైన కక్షలు, కార్పణ్యాలు; వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో ఎమ్మెల్యేలను, అసెంబ్లీని కించ పరిచే స్వేచ్ఛ పోలీసుకు ఇవ్వడం దారుణం. శివారెడ్డి హత్య కంటే ముందుగా ఈ నేరానికి బాధ్యత వహించి, ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పవలసి వుంటుంది.

శివారెడ్డి హత్యతో రాయలసీమ రక్తపూరిత రాజకీయాల వికృత రూపం మరొకసారి ప్రజల కళ్లెదుట నిల్చింది. చదువు పెరిగినా, నాగరికత పెరిగినా, ఆధునిక ప్రపంచంలో నివసిస్తున్నా, ఎంత అభివృద్ధి సాధించినా రాయలసీమలో ఆటవిక తత్వం, అనాగరిక మనస్తత్వాలు నశించి పోవడం లేదు. గ్రామ కక్షలు, ముఠాల పెత్తనాలతో ఆ కరవు సీమలోని ప్రత్యూషమూ రక్తంతో తడిసి, మలినమౌతున్నది. ఓట్ల లబ్ధి కోసం అన్ని పార్టీల నాయకులూ ఈ విద్వేష పూరిత వాతావరణాన్ని, ప్రోత్సహిస్తున్నారు. బాంబులు చేసి, తుపాకులు పేల్చి, మనుషులను తెగనరక గల్గిన వారిని ఎంపిక చేసి, సహాయం అందించి ఎన్నికల్లో తమ కనుకూలంగా ఆ రాక్షస మూకను వాడుకొంటున్నారు రాజకీయ పార్టీలు ప్రజలు విశాల దృక్పథంతో ఆలోచించి ఈ విషపూరిత వాతావరణాన్ని ప్రతిఘటిస్తే తప్ప రాయలసీమలో ప్రజాస్వామ్యం బ్రతకదు; శివారెడ్డి హత్యవంటివి ఎంత ఆపినా ఆగవు.

జమీన్‌రైతు

13.8.1943

4 పేజీలు 1.50అణా:

గూడూరు కమ్యూనిస్టుల సభలో చెప్పుల వేట్లాట

ఆదివారము రాత్రి గూడూరులో నాలుగు రోడ్ల కూడలి బజారులో సమావేశమూ రంభమైంది. ఆత కామ్రేడ్లు ఏవో పాటలు పాడారు. అటు పోయేవారు ఇటు పోయేవారు అక్కడ గుంపు చేరారు. కామ్రేడు భరద్వాజాల వారు ఆరంభించారు ఉపన్యాసం. ప్రథమంలో దేశదు దుమ్మెత్తి పోశారు గవర్నమెంటు మీద. ఆ ధోరణి మారింది, కాంగ్రెసు సోషలిస్టుల్ని రంగా ముఠాని, దేశ ద్రోహులంటూ అసంబద్ధ ప్రలాపాలు ప్రారంభించారు. ప్రజల మాటలటుంచ నిచ్చి, ప్రకృతికే అసహ్యమైందమో వర్షం కురిసి గోలతో సభ అంతమైంది. మళ్లీ వాన ఆగగానే సభ ప్రారంభమైంది. మరల కాంగ్రెసు సోషలిస్టుల, రంగా పార్టీ వారి వ్యక్తి దూషణ మొదలైంది. ఇంతలోనే సభలో కలవరం బయలు దేరింది. ఎక్కడి నుండో ఒక చెప్పు గారు భరద్వాజాల చెంత వచ్చారు. కూడా రెండవ చెప్పుగారూ అక్కడ వచ్చారు. కొందరు నవ్వినా, కొందరు సంతోషించినా, నాకు మాత్రం మనసు నొచ్చింది. ఇంతలో కాంగ్రెసు వారు చేయించారు. (గుర్రేటి బాల సుబ్రహ్మణ్యం వేశాడు) అని కమ్యూనిస్టు అనుకొనబడే సూర్య నారాయణ సింగు గారన్నారు. సభలో మరల కలవరం బయలు దేరింది. ఒకరన్నారు భరద్వాజ గారు మా యెదుట నిలువబడి యున్న బాలసుబ్రహ్మణ్యం వేసినాడని చెప్పడంలో మీరేదో వ్యక్తిద్వేషం లోపల పెట్టుకొని ఎందు సభలో మీరు యింత అన్యాయంగా నింద మోపడం ఎంత ద్రోహం. ఒక పెద్ద మనిషిని నిష్కారణంగా నిందపాలు చేయడం కదా అన్న ప్రశ్నకు భరద్వాజ "పొరపాటు నాదేను క్షమించాలి" అని చేతిలోని చెప్పుల మీదని పంపలేకున్నారు. అల్లరి ఒక్క క్షణంలో అణిగిపోయింది. సభ సమాప్తమైంది. కమ్యూనిస్టుల వింత ధోరణికి మాత్రం ప్రజలు అసహ్య పడ్డారు. వీరు చేసిందేమిటయ్యా అంటే అవకతవకగా మాట్లాడడం అందరిలో కమూర్ఖ్యతా కోరడం. ఓ కమ్యూనిస్టు పార్టీమ తల్లీ; ఈనాటికి నీకింత అధోగతి దాపరించిందమ్మా! జాతీయతా మహావృక్షానికింతో అందగా నుండిన నీవు నేడు పెండగా మారినావు "చెట్టు చెడే పుటికి కుక్కమూతి పిందెలు పుట్టిన"ట్లు ఈ కమ్యూనిస్టు మహావృక్షానికి తెగులు దాపరించింది. ఈశ్వరేచ్ఛ!!

-పెద్దన్న

50 ఏళ్ళ క్రితం ఈ వారం

మున్సిపాలిటీ

గబ్బుతొట్టి: ఈ మధ్య ఒకరోజు రాత్రి 1 గంట ప్రాంతంలో వాయువేగ మనోవేగాల్తో ఒక లారీ పరిగెత్తిందని రూటరు వార్తల్లో ప్రకటితమైందే, పక్షవాత నివారణబ్రహ్మ కాకర్ల రామక్రయ్య నామాక్షరాలచే పునీతమైందే, ఆ కాకర్లవారి వీధి పడమట తట్టు ఒక పెంట తొట్టి ఉంది. దాని గబ్బుకు నూనవ కోటంతా దద్దరిల్లి పోతున్నది. అక్కడ నానా గలీజు జరుగుతుంటది, హెల్తు దొరా ఆ తొట్టిని అక్కడ నుండి తొలగించే ఉపాయం జూడమని, సైడ్ కాల్వల బురదలు పరిష్కరించమని ప్రార్థన.

—ప్రెస్

యుద్ధపురాణం

"లావొక్కింతయులేదు, ధైర్యము
విలోలంబయ్యె, రష్యల్లచే
దావా తప్పదు, నేరు
మార్గమికలే దివిశ్వమందెన్నగా
నీవే తప్ప యితః పరంబెరుగ
మన్నింపవడగున్ మా ప్రజా
రావే "టోజో" కావవే
'జర్మనీ' రక్షించు " పొట్టంగళా"

- హిట్లర్

* పొట్టి + అంగళా = పొట్టంగళా

నెల్లూరు ముచ్చట్లు

వి.ఆర్. కాలేజిలో సైన్సు లెక్చరర్‌గా మోసస్ గారు ఉంటున్నారు. వీరి బోధన విద్యార్థులకు సంతృప్తికరంగా వుంది. అప్పుడు వీరు 3 పిరియడ్లు తీసుకుంటున్నారు. ఇక మీద 2 పిరియడ్లే చాలునని ప్రిన్సిపాల్ గారి ఉత్తర్వుట. ఇది విద్యార్థులకు, పబ్లిక్కు నచ్చడం లేదు. ఉత్తమ విద్యాబోధకుల సేవ మా కాలేజికి గిట్టదేమో?

కాలేజి కమిటీ ఎలెక్షన్ జరపదలచు కొన్నట్లు లేదు. పాత సభ్యులు తామే వేలకాడాలని చేసే కుతంత్రం యిది. వీరు అర్హులైతే ఎలెక్షన్ జరిగితే మాత్రం వీరికేం భయం? వీరినే ఎన్నుకోరా?

* * *

టవున్‌లో ఉత్తర బస్‌స్టాండు వద్ద మూత్ర పురిశాల దొడ్డి వున్నది. దాన్ని ఎప్పుడూ క్లీన్ చేసిన పాపాన పోలేదు. దాని దుర్గంధానికి చుట్టు ప్రక్కల మానవ మాత్రులు తట్టుకొనేట్టు లేకున్నది.

అక్కడే బస్సులు నిలిచే పందిరి వున్నది. నరసింహం గారుంటగా కట్టిన దాటికే గాని యివల దాని ముఖం జూచిన దాతలేరు. నైస్ ఛైర్మెన్ గారి బంగారు పాదధూళితో యీ ప్రదేశం పావనం చేస్తే నిజం తెలుస్తుంది.

—విమర్శకుడు

పినాకినీ గ్రామీణ బ్యాంకు బంగారు రుణాల దోపిడీ!

నెల్లూరు జిల్లాలోని పినాకినీ గ్రామీణ బ్యాంకులు గ్రామీణ రైతుల రక్తాన్ని చక్ర వడ్డీ పేరుతో పీల్చి పిప్పి చేస్తున్నాయి. క్రాప్ ఇన్సూరెన్స్ విధానంలోనూ ద్వంద్వ వైఖరి అనుసరిస్తున్నాయి. వ్యవసాయ రుణాలు చాలా తక్కువగా ఇస్తున్నారు; బంగారు నగలు తాకట్టు పెట్టుకొని కోట్లు పంచుతున్నారు; అందుకు 2 రూపాయల వడ్డీ వసూలు చేస్తున్నాయి. తాకట్టు రశీదు ఇవ్వక కేవలం చిత్తు చీటి ఇస్తున్నారు. ఇతర జాతీయ బ్యాంకులలో మాదిరి తక్కువ వడ్డీకి బంగారు రుణాలివ్వడం లేదు. నాబార్డు ఆదేశాలను, నిబంధనలను అతిక్రమించి హెచ్చు వడ్డీ వసూలు చేస్తూ రైతులను అధికారులను మోసం చేస్తున్నారు. గ్రామీణుల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను అవకాశంగా చేసుకొని దోపిడీ చేయడం న్యాయమా?

—ఒక గ్రామీణ రైతు

జనవాణి

వినియోగదారులు ఉద్యమించాలి!

ఎవరో వచ్చి ఏదో చేస్తారని కూర్చొని ఎదురు చూసే కంటే నిత్యావసర వస్తువుల ధరల విషయంలో వినియోగదారులే ఉద్యమించడం ఉత్తమం. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విధించిన టర్నోవర్ టాక్స్ విషయాన్నే పరిశీలిస్తే వస్తువు పై రెండు శాతం అదనపు భారం పడుతుంటే, వినియోగదారు దగ్గరకు వచ్చేసరికి అది నాలుగు శాతంగా మారుతున్నది. దీని మీద ఏ రూపంలో టాక్స్ పెంచినా భారం భరించేది వినియోగదారులే. ఇంత బరువు మోసినా [illegible] రాజ్యమేలుతున్నాయి. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమయ్యింది. వినియోగ దారులు దినదిన ప్రవర్ధమాన మవుతున్న వినియోగదార్ల ఉద్యమం ద్వారా ఈ పరిస్థితిని ఎదుర్కొని ముందడుగు వేయకుంటే భవిష్యత్తే లేదు.

నెల్లూరు —నాస్త్ర రామచంద్ర

ఎన్నికల్లో మార్పులు

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైన ఎన్నికల వ్యవస్థలో పలు లోటు పాట్లున్నాయి. వీటిని సంస్కరించక పోవడం వల్ల ఎన్నికల వ్యవస్థ పరిహాసింప జేసే స్థితికి చేరుకొంటున్నది. ప్రతి పౌరుడికి ఓటు వుండాలన్న నియమం వల్ల ప్రతి పౌరుడికి పోటీ చేసే స్వేచ్ఛ ఇవ్వడం వల్ల దేశ అభివృద్ధి కాంక్షించే మేధావుల ఆలోచనలు మంట గలసి పోతున్నాయి. చదువు సంధ్యలేని వాళ్లు [illegible]

మా మధ్య నుంచి మాయమైన
మా హితునకు మనఃపూర్వక శ్రద్ధాంజలి!



వాకాడు, విద్యానగర్ విద్యా సంస్థల జనకుడు
పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి గారి
తనయుడు, ఉత్సాహవంతుడైన యువకుడు
మాలో ఒకడుగా మెలుగుతూ, మా అందరి
మేలూ తలపెడుతు, మా విద్యా సంస్థల
పురోభివృద్ధికి మనసా వాచా కృషి చేసిన వాడు,
బంగారు వంటి తన భవిష్యత్‌ను, సుందర స్వప్నం
వంటి మా విద్యా సంస్థల అభ్యున్నతిని
విడనాడి, మా మధ్య నుంచి హఠాత్తుగా మాయమైన

నేదురుమల్లి విజయభాస్కరరెడ్డి

అకాల మరణానికి చింతిల్లుతూ, అంజలి ఘటిస్తున్నాము

మెరుపు తీగవలె మా సంస్థల
ప్రాంగణాలలో తారాడే నువ్వు
వున్నట్లుండి అదృశ్యమైపోతే
మా కెంత లోటో ఆలోచించలేదా, మిత్రమా.....

ఆరు దొంగల ముఠాలను అవలీలగా పట్టిన ఎస్‌ఐ!

పోలీసులంటే పెద్ద పులులన్నట్లే. మన పోలీసులలోనూ పులుల్లాంటివారు ఉంటారని చెప్తే అంత తేలికగా నమ్మబుద్ధి కాదు! అందులోనూ నెల్లూరు పోలీసులలో అటువంటి వారిని చూపి, చూపలేకపోతే చెప్పే వారిని అనుమానంగా చూస్తారు. మన పోలీసుల మీద మనకంత గురి! ఈ నమ్మకాన్ని వమ్ము చేస్తూ, సమర్థత, సాహసం, నైపుణ్యాలతో జిల్లాలో దోపిడీలు చేసిన ఆరు బందిపోటు ముఠాలను పట్టుకున్నారు సబిన్స్పెక్టర్ శ్రీ ఆర్. నాగేశ్వర రావు. దోపిడీలు పసిగట్టి నేరస్థుల ఆచూకీ తీసి, చాకచక్యంగా పట్టుకొని చూపడంలో అద్భుత నైపుణ్యం ప్రదర్శిస్తున్నా రాయన.

నాగేశ్వర రావు ఐదవ టౌన్ ఎస్‌ఐగా పనిచేస్తున్నప్పుడు, ఆడవారి మెడల్లోని బంగారు దండలు పెరుక్కొని పారిపోయే ముఠా ఒక దానిని పట్టుకో గల్గారు. పొద్దున్నే వీధుల్లో ముగ్గులేసుకునే ఆడవాళ్ళ, కోచింగ్ సెంటర్లకు వెళ్లే విద్యార్థినుల మెడల్లో దండలు లాగేసేవారు. దాదాపు 20 కేసులు జరిగాయట అటు వంటివి. నాగేశ్వర రావు ఐదుగురు కానిస్టేబుళ్లను ఎంపిక చేసి, సివిల్ డ్రస్‌లో ఉదయం పూట వీధుల్లో త్రిప్పి, తెలివిగా వల పన్ని ఆ స్వైర చోరులను పట్టేశారు. 7 మంది గల ఆ యువకుల ముఠా అంతా జైలా నీరి గంపే. దీనితో ఎస్పీ శ్రీ టి. కృష్ణప్రసాదు గారి కళ్లు నాగేశ్వర రావు పై పడ్డాయి. అతన్ని నాయకుడిగా పెట్టి, చాకుల్లాంటి కానిస్టేబుళ్లను తోడిచ్చి ఐదిపార్టీపేర దోపిడీ ముఠాల వేటకు తరిమారు. ఎస్పీ గారు తన పై వుంచిన నమ్మకం, చూపిన విశ్వాసం, ఇచ్చిన ప్రోత్సాహం, సహకారాలను సద్వినియోగ పెట్టుకొని ఎనిమిది నెలల వ్యవధిలో ఆరు అంతర్రాష్ట్ర ముఠాలను పట్టి, కటకటాల వెనక్కు నెట్ట గల్గాడు నాగేశ్వర రావు. ఐదిపార్టీ కొందలో ఇంత వరకూ ఏ జిల్లాలోనూ ఇన్ని బందిపోటు ముఠాలను ఇంత త్వరగా, చాకచక్యంగా పట్టుకున్న సాఫల్యం లేదు. అందువల్లే ఈ ప్రత్యేక ప్రశంస వారికి.

> **ప్రాణాలకు తెగించి మొండి ధైర్యంతో 8 నెలలు శ్రమించి దాదాపు యాభై మంది బందిపోట్లను పట్టుకున్నాడు; జిల్లాలో దోపిడీల బెడద లేకుండా చేయగల్గాడు; అందుకతడికి ప్రభుత్వమిచ్చిన బహుమానం — రివర్షన్!**

పెద్దింటి గొల్లల గ్యాంగ్

నాగేశ్వర రావు పట్టుకున్న ముఠాలలో తెల్లా డేంజరస్ ముఠా — "పెద్దింటి గొల్లల" గ్యాంగ్. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు స్వస్థలమైన ఈ ముఠా సభ్యులు ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలోని 14 జిల్లాలలో 104 దొంగతనాలు చేశారట. నెల్లూరులో అడిషనల్ ఎస్పీ శ్రీ జనార్దన రెడ్డి, లాయర్ పత్రిక సంపాదకుడు తుంగా రాజగోపాల రెడ్డి ఇళ్లలో దోపిడీలు చేసింది వీరే! వీరు రోజు మార్చి రోజు క్రమం తప్పకుండా దోపిడీ చేసే వారట.

240 మంది దొంగలు ఈ ముఠాలలో సభ్యులంటే ఆశ్చర్యం కలుగుతుంది. నాలుగైదు ఇళ్లలో కాపురం వుండి, పగటి పూట అల్యూమినియం గిన్నెల వ్యాపారం చేయడం, ఇళ్లు గుర్తు పెట్టుకొని రాత్రి పూట దోచేయడం వీరి అలవాటు. నాగేశ్వర రావు నెల్లూరు, గుంటూరు, ఒంగోలు జిల్లాలలో జరిగిన పలు దొంగతనాలను సునిశితంగా పరిశీలించి, వాటి తీరు ఒకటిగా వుండడం గమనించి, ప్రకాశం జిల్లా ఈతముక్కలలో తలదాచిన ఈ ముఠా ఆచూకీ తీశారు. కాని వారు పట్టుబడలేదు. వారిని వెన్నాడుతూ నాగేశ్వర రావు నెల్లూరు, మార్కాపురం,

తరువాత 8వ పేజీలో

కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం స్వీకరిస్తున్న ఐదిపార్టీ ఇన్స్పెక్టర్ ఆర్. నాగేశ్వరరావు

సారా వ్యాపారులకు జీవనోపాధి — కలెక్టర్‌గారు హామీ ఇస్తున్నారు!

సారా వ్యాపారం లేక పోవడం వల్ల పస్తులుండాల్సిన కుటుంబాలకు ప్రభుత్వం అండ దొరకుతున్నది! సారా నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోయిన వారెవరైనా వుంటే; సారా వ్యతిరేక కమిటీల సిఫార్సుతో తనదృష్టికి తీసుకొస్తే జీవనోపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తానని జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. సాంబశివరావు హామీ ఇచ్చారు. 6 తేది రాపూరులో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, రాష్ట్ర సారావ్యతిరేక కమిటి ఛైర్మన్ శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య, కన్వీనర్ భాట్టం శ్రీరామమూర్తిలతో కలిసి పాల్గొన్న సారా వ్యతిరేక సభలో కలెక్టర్ మాట్లాడారు. సారా నిషేధించి నాలుగు నెలలైనా రాపూరు, డక్కిలి, సైదాపురం, పొదలకూరు మండలాలలో సారా అమ్మకాలు సాగుతుండడం పట్ల కలెక్టర్ విచారం వ్యక్తపరిచారు. తానంచెర్ల గ్రామంలోని దొంగ సారా పట్టించి ఆ సారా గూండాల దాడికి గురైన పదవతరగతి విద్యార్థి మల్లిఖార్జునను శ్రీ వావిలాల తోపాటు కలెక్టర్ అభినందించారు. సభకు ముందు గ్రామంలో పెద్ద ప్రదర్శన నిర్వహించారు. డి.డి.ఓ. విష్ణు, సర్పంచ్ టి. పట్టాభిరామి రెడ్డి తోపాటు పలువురు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా వార్తలు

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటి, రోటరీ క్లబ్ సంయుక్తంగా నెలబల్లి సుందరరామిరెడ్డి స్మారక ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని 14తేది డి.ఎస్.ఆర్. కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తాయి. శిబిరాన్ని జిల్లా జడ్జి శ్రీ ఇస్మాయిల్ ప్రారంభిస్తారు. కర్నూలు డాక్టర్ కె. బాలకృష్ణమూర్తి నేతృత్వంలోని వైద్యబృందం 14 తేది రోగులను పరీక్షించి అవసరమైన వారికి 15 తేది యస్వీని రెసిడెన్షియల్ కాలేజిలో ఆపరేషన్ చేస్తారు. రోగికి సహాయకునిగా వచ్చేవ్యక్తికి 16 తేది నుంచి 20 తేది వరకు ఉచిత భోజన సదుపాయాన్ని కూడా కల్పించ నున్నట్లు రోటరీక్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు జి. సనత్‌కుమార్ రెడ్డి, ఎం. రమేష్ తెలుపుతున్నారు.

కావలి డాక్టర్ల నిరసన

డాక్టర్లను వినియోగదార్ల చట్టంలో చేర్చాలన్న ప్రభుత్వ

తరువాత 11వ పేజీలో

వెంకటగిరి గొంతెండిపోతూంది!

వెంకటగిరిలో మునుపెన్నడూ లేని విధంగా మంచి నీటి ఎద్దడి ఏర్పడి నీళ్లకై ప్రజలు అల్లాడి పోతున్నారు. వర్షాభావ పరిస్థితి వల్ల బావుల్లో నీరు ఎండిపోతే; బోర్లలో నీరు దిన దినానికి ఇంకి పోతున్నాయి.

రక్షిత నీటి పథకాలు మూలన పడ్డాయి. ప్రతి దినం అరగంట సేపు నీరు వస్తున్నాయనే గాని ఆ సన్నని ధారలో నాలుగు బిందెలు కూడా నిండడం లేదు. 35 సంవత్సరాలుగా ఎప్పుడూ లేని విధంగా ఏర్పడిన ఈ సమస్యను పరిష్కరించను పంచాయితీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాల్సింది పోయి అప్పటికే కెపాసిటీకి రెండింతలుగా ఇచ్చివున్న కనెక్షన్ల సంఖ్య చాలదన్నట్లు చెయి తడిపిన వారికి అంతా కొత్తగా అక్రమ కనెక్షన్లు ఇచ్చేస్తున్నారట. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జిల్లా పంచాయితీ అధికారి అనుమతి తీసుకొని ప్రస్తుతం కనెక్షన్ ఇవ్వాలన్న నిబంధనను ఎప్పుడో గాలికి వదిలేశారు. వీటికి తోడుగా అక్రమ మోటారు కనెక్షన్లతో పబ్లిక్ కొళాయిల్లో నీరు రావడమే గగన కుసుమమైంది. మరో వారం పది రోజుల్లో వర్షం పడకుంటే వెంకటగిరిలో నీటికై పోరాటం తప్పేట్టుంది.

నెల్లూరు ముచ్చట్లు

విచక్షణుడు

జనార్దన రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 17 తేది నాడు వచ్చారు. వారు విద్యా సంస్థల అధినేత పచ్చిక నేదురుమల్లి బాలకృష్ణ రెడ్డి గారి తనయుడు నేదురుమల్లి రాజ్యవర్ధన్ రెడ్డి ఉత్తరక్రియలలో పాల్గొన్నారు. 18 తేది అక్కడే 19,20 తేదిలలో హైదరాబాదు మండలంలో ప్రజా సన్నిహిత యాత్ర, రచ్చబండ సమావేశాలు; 21 తేది వెంకటగిరి నియోజక వర్గంలో పర్యటన. తదుపరి కార్యక్రమం ఇంకా ఖరారు కాలేదు.

జాయింట్ కలెక్టర్ రెవిన్యూ సిబ్బంది రగడ

నెల్లూరు జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర, రెవిన్యూ సిబ్బందికి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోంది. సతీష్ చంద్ర నిజాయితీ గల అధికారి. తనతో పాటు తన దగ్గర పనిచేసే సిబ్బంది నిజాయితీగా వుండాలని పట్టుబడతారు. అదెక్కడ కుదురుతుంది? అవినీతి అనేది మన రక్తంలో మిళితమై పోయిన వ్యసనం. దాన్ని మాన్పడం ఎవడబ్బ తరమూ కాదు. అక్కడే ఇద్దరి మధ్య పేచీ వస్తున్నది. ఈ మధ్య ఆయన సివిల్ సప్లయిస్ గోడౌన్లు, ఆఫీసులు, షాపు దుకాణాలకు దిడ్డీగా వెళ్లి తనిఖీ చేసి రికార్డుల పై తనిఖీలు చేసి, ఆ శాఖ సిబ్బంది కంపును కోర్టిగానైనా కడగాలని ప్రయత్నిస్తున్నారు. ఒక దిడ్డిలో ఒక ఉద్యోగిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అతడు జవాబులివ్వ లేక అతని జేబు లోంచి లంచం డబ్బు రొమ్ము పడిన చందంగా స్వయంగా తీసి మందలించారట. ఇటువంటి సంఘటనలు సిబ్బందిలో కలవరం పుట్టించాయి. ఆయన స్పీడుకు బ్రేక్ వేయకుంటే తమ డాబుకి బ్రేక్ పడిపోతుందని భయపడి ఆగం చేసేస్తున్నారు వారు.

ఇంకొక ప్రక్క సివిల్ సప్లయిస్ వంటి బంగారు గనులలో నిత్య లక్ష్మీ కటాక్షం కల్గిన కుర్చీల కోసం రెవిన్యూ సిబ్బందిలో ఆశావహులైన రెండు వర్గాల మధ్య ప్రత్యక్ష యుద్ధం జరుగుతోంది. కొందరు ఉద్యోగులు అధికార్లను ఆశ్రయించి, బలవంతంగా పెట్టి లోబరుచుకొని, సిఫార్సులు చేయించుకొని పిల్లి తరబడి ఆకర్షణీయ సీట్లకు అతుక్కొని వుండిపోతున్నారు. వారిని కదిలించడం జాయింట్ కలెక్టర్ కాదు, కలెక్టర్ తరం కూడా కావడం లేదు. కొందరు ఉద్యోగులు కదలకుండా తిష్ఠ వేసుకొని లక్షలు దండుకుంటూ

కరవ 6A పేజీలో

పినాకినీ తీరంలో ఇంకెవ్వరు కన్పిస్తారు?

జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటర్ శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి గారి ఆకాల మరణం పట్ల తమ సానుభూతిని తెల్పుతూ పెక్కురు సందేశాలు ఇంకా అసంఖ్యాకంగా వచ్చి పడుతూనే వున్నాయి. దేశవ్యాప్తంగా ఆయన తరచూ తెలియకుండానే సంపాదించు కొగలిగిన స్నేహితులు, అభిమానులు సంఖ్య చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. అన్ని సందేశాలను పత్రికలో ప్రకటించడం అసాధ్యంగా వుంది. రామమూర్తి గారి పట్ల ఎంతో అభిమానంతో, ఆవేదనతో తమ దుఃఖాన్ని తెల్పిన స్నేహితులు మన్నింతురు గాక. కొందరు ముఖ్యుల సందేశాలు మాత్రం దిగువ ఇస్తున్నాము.

త్రిపుర గవర్నర్

శ్రీ రామమూర్తి గారు నిఖార్సయిన కాంగ్రెస్‌వాది. స్వాతంత్ర్య సమరం నాటి విలువలను ఎల్లప్పుడూ పాటించేవారు. విశిష్టమైన పాత్రికేయ దాయన. శాసన మండలి సభ్యులుగా ఆయన సేవలు చిరకాలం గౌరవపూర్వకంగా గుర్తు వుండిపోతాయి. శ్రీ రామమూర్తి గారి మరణం పట్ల నేనెంతో చింతిస్తున్నాను.

కె.వి. రఘునాథరెడ్డి

గవర్నర్, త్రిపుర.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి

తెలుగు పాత్రికేయ ప్రపంచంలో, శ్రీరామమూర్తి గారు అత్యంత సాహసోపేతమైన, విశిష్టమైన వ్యక్తిత్వం కల్గిన వారు. శాసనమండలి సభ్యులుగా ఆయన నిరుపేద రైతుల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేశారు. ఆయన హఠాన్మరణం దిగ్భ్రాంతిగాలో బాధిస్తున్నది.

- డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి

పార్లమెంటు సభ్యుడు, ఢిల్లీ.

డాక్టర్ చింతామోహన్

శ్రీరామమూర్తి గారి మరణంతో మనం ఒక చిత్తశుద్ధి కల్గిన కాంగ్రెస్ వాదిని, శ్రేయోభిలాషిని పోగొట్టు కున్నాము. భగవంతుడు ఆయన ఆత్మకు చిరశాంతి ప్రసాదించాలని వేడుకుంటున్నాము.

డాక్టర్ చింతామోహన్, ఎం.పి.

మాజీ కేంద్రమంత్రి, ఢిల్లీ.

డాక్టర్ బోయి భీమన్న

మిత్రుడు నెల్లూరు శ్రీరామమూర్తి గారు ఇక మనకు కన్పించరు అన్న దుఃఖం ఎప్పటికీ తీరేదికాదు. జమీన్‌రైతు అంటే నాకు రామనాయుడుగారి తర్వాత రామమూర్తి గారే; ఒక స్థానిక వారపత్రికను జాతీయస్థాయి పత్రికలకే లక్ష్యప్రాయంగా నడిపించిన మాదిరి అద్వితీయ శ్రీరామమూర్తిగారు. పల్లెపల్లె గ్రామాల వార్తలను కూడా ఎంతో ఆసక్తికరంగా సార్వజనీనంగా పొందుపరుస్తున్న పత్రిక అది.

శ్రీ రామమూర్తిగారు, మేము అనేకపాటు విధాన పరిపక్వతలో మన్నన పొందిన మూర్తిని అభిప్రాయ వ్యక్తీకరణతో పరస్పరం సంప్రదించు కొంటూవుండే జంట సభ్యులం. ఆయన చెప్పే అనేక చారిత్రక విషయాలు నాకు అపూర్వంగా వినిపించేవి. తన ఆత్మకథను ప్రాయమని పదేపదే బలవంతం చేసిన వాళ్లలో నేనొక్కణ్ణి.

పినాకినీ తీరంలో ఇంకెవ్వరు కన్పిస్తారు? వాస్తవ మానవతను గొంతెత్తి పాడగలవారింకెవరు?

కళాప్రపూర్ణ పద్మశ్రీ

డాక్టర్‌బోయి భీమన్న,

హైదరాబాదు.

కరవ 6B పేజీలో

ఉత్తరక్రియలు

మా ఇంటి దీపం, మా అభివృద్ధికి కారకుడు,

మా తండ్రి

పులగం చిన వెంకురెడ్డి గారు

అన్నారెడ్డిపాళెం

29.7.93 తేది గురువారం స్వర్గస్తులైనారు

వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి ఉత్తరక్రియలు

18.8.93 తేది బుధవారం శిలాప్రతిష్ట

19.8.93 తేది బేస్తవారం శిలోద్వాసన (బ్రాహ్మణ బియ్యాలు)

సంగం మండలం, అన్నారెడ్డిపాళెంలోని మా స్వగృహము నందు జరుగును.

కావున బంధుమిత్రులు తెలియగోరుతాము.

—పులగం వెంకురెడ్డి కుమారుడు

పులగం వెంకురెడ్డి

జననం : 1924 మరణం : 1993

నెల్లూరుముచ్చట్లు

(6 పేజీ తరువాయి)

వేణుగోపాల స్వామి కాలేజి భవనాలు

సర్వోదయ ఎన్నికలు

మైపాడు బీచ్‌లో ముగ్గురి దుర్మరణం

డిసిసి ఇంట్లో క్విట్ ఇండియా

బంద్

నీటి కట కట

(రేపు 6B పేజీలో)

నెల్లూరు ముచ్చట్లు

(6A పేజి తరువాత)

పొలంటూరు లేక్కు ప్రాంతాలలో కాషిల్లో వచ్చినది లేదు. మునిసిపల్ కౌన్సిలర్లు లేక పోవడంతో ఆ ప్రాంతం జనం అల్లాడి పోతున్నారు. పంది పూటు స్థానానికి కూడా లేదు.

కమిషనర్ గారు ఆ ప్రాంతంలో పర్యటించి, జీవం బిల్లులన్న ద్వారా అయినా వీల్లి పనిచేసి వేయకుండి జనం కటలు లాడిపోతారు.

కావలి, గూడూరు లాంటి అదే పరిస్థితి వుంది. ఉదయగిరి, రాపూరు, వెంకటగిరి, ఆత్మకూరు వెళ్ళ రాజకాలలో పైన్లు మిలమిల మెరిసి పోతున్నాయి. లోపలికిలోనూ వీరులేదు. ఒక్క నెల్లూరు చెప్పు తప్ప తక్కిన వన్నీ ఎంచిపోయి వున్నాయి. ఋతు పవనాల ఆశ లేదు ఏ తుపానో వచ్చి జిల్లాను కరువు నుంచి విముక్తి చేయాల్సిందే.

సారా నిషేధం అమలు జరిగేనా?

జిల్లాలో సారా నిషేధం విధించి రెండు నెలలైంది. కలెక్టర్ గారు వ్యక్తిగత శ్రద్ధాసక్తులతో ఎంత తంటాలు పడినప్పటికీ నిషేధం కాగితాలకే పరిమితమైంది తప్ప, ఆచరణలో ఇంకా సఫలీకృతం కావడం లేదు. పలు గ్రామాలలో, పలు పట్టణాలలో దొంగ సారా విచ్చలవిడిగా ప్రవహిస్తూనే వుంది. ఏళ్ల తరబడి ఆ దుర్వ్యసనానికి బానిసలైన వారు ఒక్కసారిగా త్రాగుడు మానేయమంటే ఎట్లా మానగల్గుతారు? సారాయి దొరకని చోట చవకబారు బ్రాందీ విస్కీలు జోరుగా అమ్ముడౌతున్నాయి. రిక్షా కార్మికులు కూడా బ్రాందీ షాపులకు వచ్చి యాభై, అరవై రూపాయలు ఖర్చు పెట్టి కోరిక తీర్చుకుంటున్నారు. బ్రాందీ షాపుల

పంట పండింది సారా నిషేధం వల్ల. సరాసరిన రోజుకు రెండు వేలకు అమ్మకాలు జరుగుతుండిన బ్రాందీ అంగళ్లలో ఇప్పుడు పదివేల రూపాయల వ్యాపారం జరుగుతూందట.

అదృష్టమేమిటంటే, త్రాగుడు అలవాటు లేక పోయినా, ప్రక్కనే అంగడి వుండి, ఆకర్షింప బడి, దానికి బానిసగా మారే ప్రమాదం తప్పింది. అటువంటి కుటుంబాలలో ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతున్నది.

కలెక్టర్ గారు తొందరపడి కఠిన నిర్ణయాలు తీసుకొని నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలనే అత్యంత ప్రతిష్ఠంత కుండా దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ దుర్వ్యసనాన్ని సమూలం నుంచి పారద్రోలటానికి తగిన పథకాలు అమలు చేస్తే బాగుంటుంది.

నెల్లూరు బజారు

మొలగోలుకులు	
9672 (కొత్త)	3,500/
9674 (కొత్త)	3,800/
బి.ఆర్. 20	2,600/-
బియ్యం (70 కేజీలు)	480/-
బియ్యం 1 కేజీ	7.50/-
బంగారు సవర (8 గ్రా)	3,440/-
వెండి (10 గ్రా)	64/-
వేరు శెనగ నూనె (కేజీ)	35/-
మిరప కాయలు (కేజీ)	20/-
చింతపండు (కేజీ)	24/-
చక్కెర (కేజీ)	11/-
బెల్లం (కేజీ)	16/-
కందిపప్పు (కేజీ)	19/-
పెసర పప్పు (కేజీ)	17/-
మినపప్పు (కేజీ)	12/-

సంతాపాలు

(6 పేజి తరువ)

ఐ. వెంకట రావు

శ్రీ రామమూర్తి గారి మరణ వార్త తీవ్ర మనస్తాపం కల్గించింది. పినాకిని తీరం చిన్నబోయింది ఆయన లేకపోవడం వల్ల; పత్రికా ప్రపంచంలో ఇంత పోటీ, ఇంత వేగం వచ్చిన తర్వాత కూడా జమీన్‌రైతు తన ప్రత్యేకతను పదిల పరచుకుంటూ నెల్లూరీయుల ప్రియ పత్రికగా కొనసాగడం ఆశ్చర్యం కల్గిస్తుంది. శ్రీ రామమూర్తి గారి ... శైల్యం, నేర్పరితనం, విలక్షణ రచనాశైలి దీనికి దోహదం చేసింది.

—ఐ. వెంకటరావు
రెసిడెంట్ ఎడిటర్, ఆంధ్రజ్యోతి
హైదరాబాద్

మృగ్యతముడు

—ఎమ్. మల్లికార్జున రావు

మా రామమూర్తి
జీవితమొక సంగ్రామము
విజయులు కొందరు – అపజయు
లితరులు
నీ ధ్యేయం "జర్నలిజం"
అది ఓ కురుక్షేత్రం
కత్తి మీద సాము ఆ జీవిత విధానం
నిజం వ్రాసితే – నిష్ఠూరం–
వ్రాయకపోతే ఆత్మవంచన
నిర్భయంగా – నిష్పక్షపాత దూరదృష్టిగా
కలం చిందించావు "పినాకినీ తీరాన"
సాధించింది భౌతిక శరీరం చెంగిరించి కీర్తి
పతాకం
మానవ ధ్యేయం కీర్తి ప్రతిష్ఠలు
సాధించని వారు –మృతజీవులు
సాధించావు – ప్రథమ శ్రేణి ర్యాంకు
వారసత్వం శిథిలమైన "ప్రచురణ
నిలయం" అదే
జమీన్‌రైతు భవనం
తీర్చి దిద్దావు – దీక్షతో
ఆధునిక నిలయంగా
కలమిచ్చిన పెద తండ్రి
విగ్రహప్రతిష్ఠ నీ కృతజ్ఞతా చిహ్నం
ఇంటి పేరు "నెల్లూరు"
ప్రఖ్యాతి గాంచింది "జమీన్‌రైతు
రామమూర్తి"గా
లక్ష్య సాధనలో –
అలుపోటులనెదుర్కొంటూ
విజయుడవైన – ధన్యజీవి
విశాల హృదయంతో వివిధ రంగాల వారి
అభిమానం చూరగొన్నావు
నీ వారసులకు దక్కింది – ఆ అభి
మాన ధనమే
ఓ గడ్డ మీద పుట్టాము – ఓ ప్రదే
శంలోనే పెరిగాము
అభిమానం పెంచుకున్నాము–
అదే ఇందుకు నిదర్శనం

'హిందూ' శ్రద్ధాంజలి

రామమూర్తి గారి మృతి పట్ల ప్రసిద్ధ ఆంగ్ల పత్రిక హిందూ తమ ప్రగాఢ సంతాపం తెల్పింది. దానితో పాటు, ఆయన వ్యక్తిత్వాన్ని ఉగ్గడిస్తూ తిరుపతి విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్సు రీడర్ డాక్టర్ ఎస్.ఎస్. సీతారామ శర్మ వ్రాసిన చిరు శ్రద్ధాంజలిని ప్రకటించింది. దాని తెలుగు అనువాదమిది–

విఖ్యాత తెలుగు పాత్రికేయుడు శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి మరణం విస్మయాత్మకమైన గద్య రచనా ప్రక్రియకు తీరని నష్టం.

నెల్లూరు నుంచి వెలువడే ప్రఖ్యాత తెలుగు పత్రిక జమీన్‌రైతు ప్రధాన సంపాదకత్వ బాధ్యతను స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారి నుంచి వారసత్వంగా స్వీకరించిన శ్రీ రామమూర్తి గారు, అప్పటికే ప్రసిద్ధమైన ఆ పత్రికను మరింత జనరంజకంగా తీర్చిదిద్దారు; సమర్థంగా నిర్వహించారు. నెల్లూరు జిల్లాకు మాత్రమే పరిమితమైనప్పటికీ, జమీన్‌రైతుకు ఆంధ్ర రాష్ట్రంలో విస్తారంగా చదువరులు వున్నారు; శాశ్వత చందా దారులున్నారు. జమీన్‌రైతు విజయ రహస్యం శ్రీ రామమూర్తి గారు అనుసరించిన నెల్లూరు మాండలికపు రచనా శైలి మాత్రమే. తన పెద తండ్రి అడుగు జాడలలో నడచి కండగల్గిన నెల్లూరు భాషకు తన పత్రికలో ప్రాచుర్యం కల్పించారు.

సజీవత్వం, నిర్భీతిలతో పాటు అత్యంత నైపుణ్యంగా చమత్కారంగా ఆయన వ్రాసిన 'పినాకిని తీరం' వంటి రచన తెలుగు జర్నలిజంలో మళ్లీ కన్పడటం చాలా కష్టం. శాసనమండలి సభ్యుడుగా కూడా వుండిన శ్రీరామమూర్తి గారు మరెన్నో సత్కారాలకు అర్హులు. సమకాలీన విషయాల పై తన స్వంత అభిమానాలు, నిర్దిష్ట అభిప్రాయాలు వున్నప్పటికీ శ్రీరామమూర్తి గారు తన వృత్తి ధర్మానికి వాటినెప్పుడూ అడ్డంకం కానివ్వలేదు. సాహసం, చిత్తశుద్ధి ఆయనకు ఒక విశిష్ట సంపాదకుడుగా తీర్చిదిద్దితే, మానవతా దృక్పథం ఆయన్ను స్నేహితుల హృదయాలలో పదిలమైన స్థానం కల్పించింది. శ్రీరామమూర్తి గారు పది లక్షల మందిలో ఒకడిగా చిరకాలం గుర్తిండిపోతారు.

హిందు, 30.7.1993

A4(a) Notice

ప్రకటన

సాల్టు లైసెన్సు నం. 130/ఎక్సటెన్షన్ I, కృష్ణపట్నం సాల్టు ఫ్యాక్టరీ, ముత్తుకూరు మండలం, నెల్లూరు జిల్లా యొక్క పైకిత లైసెన్సు దారులైన శ్రీమతి కలాట్టి రంగమ్మ అనువారు, 15.1.1992 తేదిన మరణించినారు. లేట్ శ్రీమతి కలాట్టి రంగమ్మ 17.6.91 తేదిన వ్రాసిన వీలునామా ప్రకారం తానే ఆమె ముఖ్య వారసుడనని తెలుపుచూ, శ్రీ కలాట్టి వెంకట కృష్ణ అనువారు లైసెన్సును తదనుగుణముగా మార్పు చేసి తన పేర యిప్పించ వలసినదిగా కోరుచున్నారు. అంతే కాక ఈ విషయమై జిల్లా మునుసబు కోర్టు, నెల్లూరు వారి వద్ద నుండి O.S. No. 130/92 అను దావా ద్వారా, డిక్రీ కూడ పొందియున్నారు.

2. ఈ విషయమై, యింకను ఎట్టి అభ్యంతరములు ఆక్షేపణలు వున్నచో, ఈ దిగువ సంతకము చేసిన వారికి, ఈ ప్రకటన వెలువడిన 30 (ముప్పది) దినములలోగా వ్రాత పూర్వకముగా తెలియపరచ వలెను. ఈ 30 దినముల గడువు లోగా ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియ పరచకున్న ఎవరికిని, ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు లేవని భావించబడి, సాల్టు లైసెన్సు నం. 130/ఎక్సటెన్షన్ I ను, శ్రీ కలిసెట్టి వెంకట కృష్ణ గారికి యివ్వబడును.

F.No. 11/L.No. 130/Ex.I/92
తే.12.7.93

డిప్యూటి ఫ్యాక్టరీ ఆఫీసర్
కృష్ణపట్నం సాల్టు ఫ్యాక్టరీ

శివారెడ్డి పద్యాలు

స్త్రీ జాతి

అడవాని శక్తి అపేక్ష నేనంటె
ఆ దివాళ్ల నుసుపు అతిమగుట
అప్పై ఫుటిగి పొయ్యి అక్షా స్నాన
కవిని పలుకరిం, జాతోత!

ఆ దినాలు వెరు అప్పుల్ల స్త్రీ జాతి
సాంప్రదాయమేమ, వదుపు సాము లేదు
పుండిరాదు బ్రతికి ప్రత్యక్షముద్రాక
దాటుకున్నవాడు ధన్యజీవి!

కాదు గౌరవింటె కడుపుల్పరిస్తుంది
మతును ఉచ్చుకొంటి మాపువేషు
కోరి ఉంచ వమ్ము కొనబల్కతినబల్కి
ప్రతిది మాకు తెలుసు పాఠకులకు!

సత్కారం

పండకాయిమయిస్తె పెళ్లిదు
శాలిశ్వాలయిస్తె కాదన్ను
మెయ్యనాని బరువుల ముప్పన్నావ
అంతవరకె విజయు కొంత వరకు

కవిని తోడులేక

కవిని తోడులేక కల్లాట్ల అదుకుంద
సిగ్గులేంద రక్కి మందమందు
పందుకేమగొని సాగిస్త పదునమ్ము
ప్రతిది చూచి వప్తె పైకి పొయ్య

MLA శివారెడ్డి హత్య

మట్టుపెట్టినారు రాజకీయులు పెద్ది
కాళ్ల ఎక్కుతుంటె కవికి దగ్గ
రోతగాక రొయ్య ఘోరాత ఘోరమ్ము
అంతకంటె పాపమెక్కడుంది!

ఏమి తప్పు జేస్తె యిందుగ్గ యూరాల్ని
ఘోరమైన చావు దారుణమ్ము
ఏమి జేయక పాత లేకుంటె
పట్టపగలు యింత పనికి దిగరు!

ఎవరికేమి తెలుసు యీ రాజకీయాలు
చెడ్డ మంచి ప్రతిది
మంచి చావునెస్తెమందేమి బొయ్యింది
పగపట్టిల్ల లాగి తెగినదాక!

సణుగుడు

(2 పేజీ తరువ)

తాను పదవులు లేక ఇంట్లో కాలం గడప వలసి వచ్చిందనే కుళ్లుతో మాట్లాడాల మకోవాలా?

స్వాతంత్ర్యానంతరం దేశంలో ఏ అభివృద్ధి జరగలేదని విస్తార పదవమంటె అది తనను తాను విమర్శించుకోవడమే నని గ్రహించి వుంటే బ్రహ్మానంద రెడ్డి గారిల్లా వేరు పారేసుకొని వుంటే వారు కారు. రాష్ట్రం అవతరించినప్పటి నుండి ఎమర్జెన్సీ రోజుల వరకు ఆంధ్ర దేశం పైన పెత్తనం అయనదే. అన్నేళ్లు వివిధ రూపాలలో అధికారం చలాయించిన వ్యక్తికి ప్రజలను అభివృద్ధి చేసే అవకాశమే రాలేదా? రిగ్గింగులు, ఓట్ల కొనడాల గురించి మాట్లాడాడాయన. వరసిరాప్పు పెటలో తాను చేసిందేమిటో ఆ సమయంలో గుర్తుకు వచ్చినట్లు లేదు. ఈ రోజు తన కుమారుడు ఏమి చేస్తున్నాడో స్ఫురణకు రాలేదు కాబోలు.

ఎన్.జి. రంగా వంటి వారు మాట్లాడాల్సిన మాటలు కాను బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడేస్తె వినేదెట్లా? వృద్ధనారీ పతివ్రత్యం అంటె ఇదేనా!

పాడవే కోయిలా!

జయంపుకృష్ణ

సమ్మతులసమ్మతులు
విశ్వాసవిశ్వాసాలు
పుట్టుత్తు మహమ్మార్లు
దాందు కుంభకోదాలు
రోరల రొదల స్వరల పుర్ర
హాయిగా తీయగా
ఆలపించు కోయిలా!
సమతావపు వీణ తంత్రి
సవరించి సవరించి
సరికొత్త రాగాన్ని
[illegible] పాడవే!
కావేరి నర్మదాలు
కాశ్మీరు పంజాబులు
కలసి మెలసి తీగలాగ
వేసవి వెలుగు లాగ
అనిర్వచనీయ వాహకమై
అంతరంగాల పద్యశ్లోమై
ఆలపించు కోయిలా
ఆలపించవె యూవేలా—
కోసుకున్న రోజనికి
కలుపాదు కోయిలా!
స్వదేశాభ్ర పదలుబాగు
దమనకాన్ని సాగించు
సమావాసు లాహారిలో
ఆహ్వానం పూరించు—
అగస్టు పదిహేనున
అందరికి పండగని
గుర్తు చేయవె, పాటతో
స్ఫూర్తి నియవే!
చైతన్యం నిమదానం
పొందాలని అందాలని
అందమైన సరిగమలు
జీవగతికి కావాలని
పరస్త్రెటం నిర్వీర్యం
వదలిపెట్టి అడగాలని
ఆలపించవే; అగక
గళం పెంచి నిల్పవే!
ఈ దేశం ఈ దేహం
ఒక్కటనను హాహాహో
స్వాతంత్ర్యం మనపాలిట
దివ్యవరం నవ్యతరం
మతం లేదు కులంలేదు
భరతమాత బిడ్డలమని
మనం అందా గుండె నిండ
రపరపరప లాడాలని
పాడవే కోయిలా! ఆడవె
విశ్వశాంతి కావాలని పాడవే!

నివాళి....



నిష్కల్మష హృదయుడు
మాకు ఉత్తమ మాట మందలింపు నిచ్చే మాన్యుడు

నెల్లూరు శ్రీ రామమూర్తి గారు

ఆయన్నిక చూడలేమంటే, వారి అమృత జల్లుల్లాంటి స్నేహపూరిత వాక్కులు ఇక వినబడవంటే మాకు పట్టరాని దుఃఖాన్ని కలిగిస్తూంది. వారి దివ్య స్మృతులు మాత్రం మిగిలినవి. మా హృదయాల్లో మీరు శాశ్వతంగా జీవిస్తారు. మీ స్మృతికి మా హృదయ పూర్వక నివాళి.

— గ్రిద్దలూరు మల్లిఖార్జున రావు, ఉష
హైదరాబాద్

'సర్వోదయ'కు సజీవ పాలనా సంస్థ సంతరించేందుకు సహకరించండి!

శ్రీ సర్వోదయ ఎడ్యుకేషన్ కమిటీ మరియు కాలేజి కమిటీ ఎన్నికల సభ్యుల లిస్ట్ తయారు చేయవలసినదిగా ప్రభుత్వం ఆదేశించినది. పాత కమిటీని రద్దు చేసి కాలేజి పరిపాలన కొనసాగించాలని నిర్ణయించింది. కాలేజి స్థాపనకు వదాన్యతతో విరాళమిచ్చిన దాతలందరికీ బై లా ప్రకారం ఓటు వేసే అవకాశం కల్పించి నిజమైన దాతలెవరో నిర్ధారించి, వారి జాబితాను రూపొందించి ఎన్నికలు నిర్వహించమన్న ప్రభుత్వ ఆదేశం ప్రకారం, తగిన ఏర్పాట్లు చేస్తున్నాము. విడవలూరు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. గంగాధర రెడ్డి స్పెషల్ ఆఫీసర్‌గా ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 14.4.93 ఛార్జి తీసుకొన్నాక సక్రమ పాలన నందిస్తూ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించారు. సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరుగుతాయి. సర్వోదయ దాతలందరూ సహకరించి సత్వరం ఎన్నికలు జరిపేందుకు, సర్వోదయ కాలేజీకి సజీవమైన, ప్రజాస్వామ్య యుతమైన పరిపాలనా వ్యవస్థ సంతరింప జేసి, కాలేజి అభివృద్ధి పరచేందుకు తోడ్పాటు నందించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

సింహపురికే వన్నె తెచ్చిన విద్యా సంస్థ సర్వోదయ సక్రమంగా నిర్వహించుకొని ప్రతిష్ఠ నిల్పడం మనందరి బాధ్యత!



సి.సి. సుబ్బరాయులు, ఎం.ఎ.,
కన్వీనర్
కె.ఎ.ఎస్. గుప్త, బి.ఎస్.సి.,బి.యల్.,
ఎం.ఎల్.ఎస్. గుప్త
పొదర్తి ముత్యాలు
కె.సి. మునికుమార్, ఎం.ఇ.,
(స్వర్గీయ వాకాటి సంజీవశెట్టి నామిని)

శ్రీ సర్వోదయ ఎడ్యుకేషన్ కమిటీ మరియు కాలేజి
ఫౌండర్స్ అండ్ లైఫ్ మెంబర్స్ అసోసియేషన్ సభ్యులు
16/397, అత్తితోట అగ్రహారం, నెల్లూరు -1
ఫోన్: 27567

దొంగలముఠా

(5 పేజీ తరువాయి)

కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో తిరిగారు. వివరాలు సేకరించారు. ఒక కాలనీలో ఒక గ్రామ కాపరి పరిశీలనలో ఉండగా పెద్ద వాడిన్ని జంట పై దాడి చేయబోతే వారు పరుగెత్తారు. జీపులో తరుముతూ పోలీసు రైల్వే లైను దగ్గర గేటు వద్ద జీపు ఆపుకోవల్సి వచ్చింది. పోలీసులను చూడగానే ఆ బందిపోట్లు పెద్దల ప్రక్కనున్న రాళ్లతో యుద్ధానికి దిగారు. జీపులోని వారందరికీ దెబ్బలు తగిలాయి. అయినా వెన్నంటి వెళ్లి, ప్రక్కనే మరొక కాలనీలో దోపిడి చేయబోతుండగా అటకాయించి ఒకేసారి 14 మందిని పట్టేశారు. విచిత్రమేమిటంటే, సివిల్ డ్రస్‌లో వున్న వీరు దొంగలను పట్టుకోబోతే ఆ కాలనీ ప్రజలే ప్రతిఘటించారట. ఆ తర్వాత జరిగిన ఇంటరాగేషన్‌లో వీరు 104 దొంగతనం కేసుల ఒప్పుకొని 6 లక్షల రూపాయల బంగారు స్వాధీనం చేశారు.

ప్రాణానికి ప్రమాదం

కావలికి చెందిన మాజీ కానిస్టేబుల్ పీట్ల సుధాకర్ ముఠా అరెస్ట్ నాగేశ్వర రావు సాధించిన మరొక విశేష విజయం. ఒకరి దగ్గర తననుఅటకాయించిన ఒక ఎస్‌ఐను కత్తితో పొడిచి పారిపోయాడు సుధాకర్. నాగేశ్వర రావు వారిని వెతుక్కుంటూ వెళ్లి కర్నూలు జిల్లాలోని పెనుగొండవరం అనే ఒక పెద్ద సెటిల్‌మెంట్ కాలనీలో అచూకీ పట్టారు. ఆ కాలనీకి చుట్టూ అవని. నట్టబైళ్లు వేటలో తిరిగే పోలీసులు సివిల్ డ్రస్‌లో వున్న తమను చూసి, నట్టబైళ్లనుకొని కాల్చి పారేసే ప్రమాదముంది. అయినా ఒక రోజు సుధాకర్‌ను వెంబడించి అడవిలోకి వెళ్లి కానిస్టేబుళ్లతో చుట్టు ముట్టారట. వారు పరుగెందుకున్నారు. ఈలోగా ఒక నాగుపాము ఇన్స్‌పెక్టర్ పైకి ప్రాకింది. అంతలో ప్రక్క సుధాకర్ కత్తితో ఎదురు తిరిగాడు. పై ప్రాణం పైనే పోయే పరిస్థితి అది. గుండెలు జారిపోతున్నా పూపిరి బిగ్గ బట్టి నిలవడంతో సుధాకర్ లొంగిపోయాడు. వారి ద్వారా 11 చోరీ కేసులు పరిష్కారమై, లక్ష30 వేలు రికవరీ అయింది.

పులి సంజీవయ్య ముఠా

బుచ్చి, సంగంలకు చెందిన గిరిజన ముఠా ఇది. పులి సంజీవయ్య వీరికి నాయకుడు. నెల్లూరు, ఒంగోలు, గుంటూరు జిల్లాల్లో ఎన్నో దోపిడీలు చేశారు. దోపిడితో పాటు ఇంట్లో ఉండేవారిని వరుసగా కర్రించిన ఆడవారిని చెరచడం, వారి చేతే అన్నం వండించుకొని తినడం ఈ నికృష్టుల కలవాటు. నాగేశ్వర రావు ఈ ముఠాను కాళహస్తిలో నాటకీయంగా అరెస్ట్ చేశారు. 18 దోపిడిల పోలిసి బయటు పడడంతో పాటు, రెండున్నర లక్షలు తిరిగి స్వాధీనమైంది.

దారి దోపిడీ ముఠా

జాతీయ రహదార్లు, ఇతర ప్రధాన రోడ్ల మీద రాళ్లు దుప్పలు అడ్డం పెట్టి బస్సులు లారీలు ఆపి దోపిడి చేసే నెమళ్ల పెదకొండయ్య ముఠాను కూడా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వరసరాజా నేతృత్వంలో కొమర పూడిలో, ఒక దోపిడి జరుగుతున్నప్పుడే పసిగట్టి, దాడిచేసి, పట్టుకో గల్గారు నాగేశ్వర రావు. అయితే ఈ దాడిలో ఆ ముఠా నాయకుడు మాత్రం తప్పించుకున్నాడు. దొరికిన దొంగల నుంచి32 దోపిడిల సమాచారం రాబట్టి లక్ష రూపాయలు రికవరీ చేశారు.

నెల్లూరు, ఒంగోలు, గుంటూరులలో 26 దొంగతనాలకు కారకులైన పాల వెంకటేశ్వర్లు అనే మరొక పెద్ద ముఠాను కూడా నాగేశ్వర రావు అరెస్ట్ చేయగల్గారు. వీరూ పెద్దింటి గొల్లల సంబంధీకులే. వీట వారితో పాటు మరొక ఏడు మంది పట్టుబడ్డారు. 3 లక్షల దొంగ సొత్తు దొరికింది. పెద్దింటి గొల్లలకు సంబంధించిన వివిధ గ్యాంగులు, వాటి నాయకుల వివరాలు వీళ్ల నుంచి రాబట్ట గల్గారు.

దొంగ నోట్ల గ్యాంగ్

నాగేశ్వర రావు చేసిన మరొక ప్రశంసనీయమైన నేర పరిశోధన – ఒక దొంగ నోట్ల ముద్రణ ముఠాను పసిగట్టి పట్టుకోవడం. కాకు సుందరయ్య నాయకత్వంలోని ఈ గ్యాంగ్‌ను ఇటీవలే అరెస్ట చేశారు. ఇంటరాగేషన్ జరుగుతూంది.

ఒక్క ఇన్స్‌పెక్టర్ ఇంత స్వల్ప వ్యవధిలో రాష్ట్ర మంతా తిరిగి, వెంటాడి, వేటాడి ఇన్ని బందిపోట్ల గ్యాంగ్‌లను పట్టుకో గల్గడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. పైగా నాగేశ్వర రావుకు కాని, అతని 'బిడిపార్టీ' లోని కానిస్టేబుళ్లకు గాని నేర పరిశోధనలో శాస్త్రీయమైన శిక్షణ వంటిదేది లేదు; ఆధునిక పరికరాలూ లేవు. కేవలం మొండి ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసాలే వీరి విజయానికి కారణాలు. ఈ బందిపోట్ల వేటలో రెండు మూడుసార్లు నాగేశ్వర రావుకు, ఎన్నోసార్లు కానిస్టేబుళ్లకు ప్రాణాపాయం సంభవించింది. దానికి భయపడి వుంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. ఒక్కొక్కసారి వారం పది రోజుల పాటు అందరూ కలిసి ఇల్లు వాకిలి వదిలేసి ఎక్కడెక్కడో తిరగాల్సి రావడం, అత్యంత ప్రమాదకరమైన సెటిల్‌మెంట్ కాలనీలలో మాటువేసి రాత్రి పగలు నిద్రాహారాలు లేకుండా పొంచి వుండ వలసి రావడం అంత సులభమైన విషయం కాదు. మానసికంగా ఎంతో ధైర్యం, పట్టుదల వుంటే తప్ప ఆ పరిస్థితులలో పని చేయలేరు.

ఇంత కష్టపడి, ఇన్ని విజయాలు సాధించినా నాగేశ్వర రావుకు వర్లివెట్ మెడాలేదు కాబట్టి, తెరవెనుకే వుండిపోయాడు. ఇప్పుడూ బయటకు వచ్చి వాడు కాదు కాని, వివరాలు చెప్పి తీర వలసిందేనని పట్టు బట్టడంతో మొగమాటంగా మాట్లాడారు. ఎస్‌పి శ్రీ కృష్ణప్రసాద్ సమయోచితంగా అందించిన సహకారం, ఇచ్చిన ప్రోత్సాహం, దొంగల ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో ఆయన పన్నిన వ్యూహాలు తమను ముందుకు నడిపించా యంటాడు నాగేశ్వర రావు. నెల్లూరు డిఎస్పి శ్రీ లక్ష్మి రెడ్డి కూడా ఎప్పటికప్పుడు తమకు మానసిక ధైర్యం కల్గించారని కృతజ్ఞతలు చెప్తున్నారు.

కష్టపడినందుకు రివర్షన్ శిక్ష

ప్రాణాలకు తెగించి, పోలీసు వృత్తి ధర్మాన్ని మనసా వాచా పాటించి, రాష్ట్రంలో ఏ పోలీసులూ చేయలేని సాహసంతో ఇందరు బందిపోట్లను పట్టుకొన్నందుకు ప్రభుత్వం ఆయనకిచ్చిన బహుమానం – ఎస్‌ఐ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా రివర్ట్ చేయడం. సర్వీసు తక్కువగా వుందనే సాకుతో ప్రభుత్వం గుడ్డిగా ఈ నిర్ణయం తీసుకున్నదట. అదే అంకొక దేశంలో అయి వుంటే నేరపరిశోధనలో విరుపమాన నైపుణ్యం చూపిన అటువంటి పోలీసులను ఎంత ఘనంగా సత్కరించి వుండేవారో! అప్పుడైనా ఎస్‌పి గారు చొరవ తీసుకొని నాగేశ్వర రావును పిలిచి పెంచి ప్రతిష్టాత్మక సర్వీసుకు పంప గల్గితే, అతనిలోని నేరపరిశోధనా నైపుణ్యం, సాహసం మరింత సమర్థవంతంగా వినియోగంలోకి వచ్చి ప్రయోజకు చేకూరు.

నాగేశ్వర రావు స్వస్థలం జలదంకి. కావలిలో ఇంటర్మీడియట్ వరకు చదివి, కానిస్టేబుల్‌గా సర్వీసులో చేరారు. ప్రమోషన్ పైన ఎస్‌ఐ అయ్యాడు. వృత్తి నిర్వహణలోనే కాక వ్యక్తిగత జీవితంలోనూ నాగేశ్వర రావు ఆదర్శ ప్రాయుడు. అతనిది ఆదర్శ వివాహం. పోలీసునన్న గర్వం, ఇందరు ముఠాలను పట్టుకొన్నానన్న అతిశయం మచ్చుకు కూడా కన్పించవు. కష్టానికి రివర్షన్ శిక్ష పడిందన్న దిగులూ చూపడం లేదు. న్యాయం జరిగి తీరుతుందన్న నమ్మకంతో ఎదురు చూస్తున్నారు. అయన్ను టౌన్‌లోని సంస్థలు ఏవైనా తగిన రీతిలో సత్కరించడం బాగుంటుంది.

నాగేశ్వర రావు నేతృత్వంలోని బిడి పార్టీలో సభ్యులుగా వుండి, అతనితో పాటు ప్రాణాలకు తెగించి పని చేసిన కానిస్టేబుళ్లు వీరూ – ఎస్. సుధాకర్, కె. మురళీ ప్రసాద్, వి. రమణయ్య, ఎస్. సూర్య నారాయణ, పి.వి. సుబ్బారావు, షేక్ రహంతుల్లా, సి.హెచ్. వెంకటేశ్వర్లు.

– అల్లూరు రహీం

పంచాంగము

15 తేది ఆదివారము భారత స్వతంత్ర దినోత్సవము

17 తేది మంగళ వారము మఘ కార్తె ప్రారంభం

18 తేది బుధవారము అధిక భాద్రపద మాస ప్రారంభం

ముహూర్తములు లేవు

ఆగస్టు తిథులు

శ్రావణ బహుళ

తే 14 శని ఏకాదశి ఉ.గ.	6.10 వ
తరువాత ద్వాదశి పూర్తిగ	
తే 15 ఆది త్రయోదశి రా.గ.	4.50 వ
తే 16 సోమ చతుర్దశి రా.గ.	3.20 వ
తే 17 మంగళ అమావాస్య రా.గ.	1.30 వ
అధిక భాద్రపద శుద్ధ	
తే 18 బుధ పాడ్యమి రా.గ.	11.20 వ
తే 19 గురు విదియ రా.గ.	9.00 వ
తే 20 శుక్ర తదియ రా.గ.	6.45 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

మంచి చిత్రాలు ఏ మూలనున్నాయో వెతికేదెట్లా?

ఇటీవల ఏ ఇద్దరు నిర్మాతలు ఒక చోట కలుసుకున్నా "మంచి సినిమా అంటే ఏమిటి?" అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు. "మంచి చిత్రాలకే మన్నిక" అని ప్రముఖ [illegible] "శృంగారం, [illegible] ట్రిక్స్ లాంటి [illegible] మసాలాలు లేకుండా తీసినదే మంచి చిత్రమైతే అది ప్రజాదరణను ఎలా నోచుకుంటుంది?" ఈ ప్రశ్నలను [illegible] [illegible] తెలుగు చిత్రాల దోరణి అంతలో మారేటట్లు లేదు.

కమలహాసన్ సాధనలు

కమలహాసన్ జన్మతః నటుడు. మొదట కె. బాలచందర్ వద్ద స్క్రిప్ట్ అసిస్టెంట్‌గా, ఆ తర్వాత డాన్స్ అసిస్టెంటుగా, అసిస్టెంట్ డైరెక్టర్‌గా, ఎడిటర్ అసిస్టెంట్‌గా వివిధ శాఖల్లో [illegible] పొంది, హీరో అయి, నిర్మాతగా ఎదిగాడు. [illegible] "మహానది" తమిళ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాస్తున్నాడు. కావేరి [illegible] గోదావరి తీరాలలో జరిగే కథాంశం ఉన్న చిత్రం [illegible] షూటింగు జరుగుతుందట. ఇలాగే కమల్ తను నటించే అన్ని చిత్రాలలోని పలు శాఖల్లో శ్రద్ధ వహిస్తుంటాడు. ఇటీవల [illegible] ఆయన [illegible] నుంచి ప్రతి రోజూ ఉదయం గణ్టల గలగలలు వినిపిస్తున్నాయి. "సింగపూర్‌లో నా వాయిద్య [illegible] ఏర్పాటు చేయబడింది. [illegible] వేల మంది కూర్చుని [illegible] అడిటోరియంలో [illegible] నమ్మలేదు– దాదాపు 2 గంటల [illegible] అందుకని ఎంతో కష్టపడి [illegible] ప్రాక్టీస్ చేస్తున్నా," అన్నాడాయన. [illegible] కమలహాసన్ [illegible] ఆయన [illegible] శ్రీరామరక్ష.

> సి
> సి ని మా
> మా

"పరుగో పరుగో"

[illegible] హీరో [illegible] సమర్పణలో [illegible] "పరుగో పరుగో" చిత్రం షూటింగ్ ఈ నెల్లో తిరుపతిలో జరిగింది. "వివాహ భోజనంబు" చిత్రం తర్వాత ఈ చిత్రంలో రాజేంద్ర ప్రసాద్ [illegible] శ్రుతి, [illegible] [illegible]

10వ పేజీలో

హత్తుకోమ్మా అంటే ఏకంగా హీరోకు ముద్దు పెట్టేసిన హిందీ తార

ఉత్తరాదినుంచి దిగుమతి చేసుకొంటున్న తారలు మన తారలకన్నా ఒక్క అడుగు ముందు ఉంటారనడానికి తార్కాణం [illegible] (తమిళ) అనే తమిళ చిత్రంలో హీరో [illegible] సరసన నటిస్తున్న [illegible] గోల్డెన్ [illegible] చిత్రీకరిస్తున్నప్పుడు ఒక పాటలో హీరోను [illegible] ఎలా [illegible] వివరించిచూపాడు నృత్య దర్శకుడు [illegible] హీరో పెదవులకు తన పెదవులను తాకించింది కూడా. దీంతో ఆ యూనిట్‌లోని వారందరూ దిగ్భ్రమ చెందారు. ఉత్తరాది తారలు ఎంతకైనా తగుదురు!

జయప్రద నటించే భక్తి చిత్రం

డిసెంబర్ నెలలో అయ్యప్ప సీజన్ ప్రారంభమయ్యే ముందు ఆ స్వామి మీద ఏదో ఒక పౌరాణిక చిత్రం తయారవడం తమిళనాడులో మామూలు. ఈ మారు "పరువాన్ మణికంఠన్" (రానున్నాడు మణి కంఠుడు) అనే చిత్రానికి అంకురార్పణ జరిగింది.

ఇందులో స్వామి భక్తురాలిగా జయప్రద నటిస్తోంది. [illegible] హీరో. "ఇటువంటి పాత్ర ధరించాలని [illegible] ఈ చిత్రం హిందీ, తెలుగు భాషల్లో కూడా డబ్ చేయబడుతుంది. [illegible] ఈ విశిష్టమైన పాత్రలో నన్ను చూసి ఎంతో ఆనందిస్తారు" అంది జయప్రద. డైరెక్టర్ [illegible] కి ఇది 99వ చిత్రం.

ఆదాయపు పన్ను శాఖ దాడులు

గత వారం మద్రాసులో హీరో అర్జున్, హీరోయిన్ [illegible], డైరెక్టర్ [illegible] భవనాలపై ఆదాయపు పన్ను శాఖ వారు జరిపిన దాడులలో లెక్కలకు మించి [illegible] బయటపడ్డాయట. ఇది తెలిసిన మరికొందరు తారలు జాగ్రత్త పడ్డారట.

రాహుకాల ముహూర్తం; 13 పిల్లుల శకునం; వితంతువులతో దీపం ఆర్పడం

మన్సూర్ ఆలీ ఖాన్ వెరైటీ ప్రారంభం!

"కెప్టెన్ ప్రభాకర్" తమిళ చిత్రంలో విలన్‌గా నటించిన మన్సూర్ అలీఖాన్ పబ్లిసిటీ కొరకు తరచూ తమాషా ఎత్తులు వేస్తుంటాడు. ఈయన మరో చిత్రానికి ఎంత పెద్ద పేరో చూడండి. "రాజాధి రాజ రాజరాజ కులోత్తుంగ రాజమార్తాండ రాజ గంభీర కాత్తవరాయ కృష్ణ కామరాజన్" ఈ చిత్రాన్ని తెలుగులో "రాజాధిరాజ రాజకులశేఖర రాజ మార్తాండ రాజ గంభీర శ్రీ కృష్ణ దేవరాయ దొంగ రాజా" అని అతనే డబ్బింగ్ చేస్తున్నాడు. ఇంత పెద్ద పేరు చూసి కొందరు కొంగొత్త దారులు [illegible] ఈయన మరో తాజా చిత్రం "రావణన్" దీనికి దర్శకుడు రామదాస్, హీరో అలీఖాన్. ఈ చిత్రానికి ఆగస్టు 3 మంగళవారం 3 - 4.30 గంటల మధ్య రాహుకాలంలో విఘ్నరంగా ప్రారంభోత్సవం జరిగింది. ఆ ఉత్సవానికి హాజరైన నటీనటుల చేతుల మీదుగా 13 పిల్లులను వదిలారు. ఆ పిల్లులను సేకరించడానికి ఎంతో ప్రయాస పడ్డారట. ఆ తర్వాత అక్కడ ప్రకాశిస్తున్న జ్యోతులను ఎనిమిది మంది వితంతువులు ఊది ఆర్పడంతో ప్రారంభోత్సవం జరిగింది. భర్త పోతే అమాయకురాలైన భార్య అపశకునమా? మనుషులకు [illegible] వేయని పిల్లి అపశకునమా? [illegible] కట్టుకున్న భార్యభర్తలు ఎదురుగా ఉంటే తమిళ "ఆడి" నెల (ఆషాఢం)..... 13వ నెంబరు ఏం చేసింది? రాహుకాలంలో సినిమా ప్రారంభిస్తే విజయవంతం కాదా! కథలు [illegible] కాని, ఈ మూఢ నమ్మకాలేమిటి?" అని మన్సూరాలీఖాన్ ఉపన్యాసం [illegible] మన తెలుగు చిత్ర నిర్మాతలు ప్రతి దానికి [illegible] హీరో [illegible] చిత్రాలు విడుదల చేస్తున్నారు. అవన్నీ బాగా ఆడుతున్నట్లు [illegible] [illegible] చిత్రం ఫ్లాప్ అయితే ప్రేక్షకులను [illegible] నిందించడమెందుకు?

✧✧

బాపు, రమణల అందమైన చిత్ర కావ్యం

మిష్టర్ పెళ్లాం

బాపు-రమణల జంట పేర్లే ముగ్ధ మనోహర, స్నిగ్ధ, దృశ్య కావ్యాలతో పాటు సకుటుంబ సపరివారంగా చూడతగ్గ చిత్రాలనూ రూపొందించి ఘనత కెక్కారు. భావుకుడైన బాపు మదిలో మెదిలే ఆలోచనలకు ముళ్లపూడి వెంకటరమణ రచన మాత్రమే సంతృప్తి పరిచేట్లు చేయగలదని [illegible] ఆ జంటను మాట చెప్పవచ్చు. తాజా చిత్రం "మిష్టర్ పెళ్లాం"లోని కథ పాదాలు, కాని పాత్రలు మలచిన తీరు, శిల్పగమనం సాగిన వైనం ప్రేక్షకులను అద్భుతం అన్పించే [illegible] ఇటీవల కాలంలో సకుటుంబంగా సినిమాకు [illegible] ప్రేక్షకులు నిర్భయంగా చెళ్లతగ్గ సినిమా యిది.

ఆనాదిగా స్త్రీ పురుష [illegible] కుటుంబం [illegible] [illegible]

"మిష్టర్ పెళ్లాం"గా మారినా "మిష్టర్ మొగుడు" తన పురుష అహంకారాన్ని వీడడు. [illegible] శ్రీమహావిష్ణువులక్ష్మీదేవిల మధ్య ఎవరెక్కువ తక్కువ అనే విషయం తెలుసు; "మామూలు మనుషులం మనమెంత" అనే ట్విస్ట్‌తో చిత్రాన్ని

> చిత్రసమీక్ష
> అబ్బూరు రహీం

ప్రారంభించిన దర్శకుడు మధ్యలో మగవాడికి పైచేయిగా చూపి చివరికి అదా, మగ సమానమన్న నీతితో చిత్రాన్ని ముగించారు. బ్యాంకు ఉద్యోగం [illegible] హీరో [illegible] కాకుండా పుండవలసిన విషయం గందరగోళంగా వుంది. బ్యాంక్ ఉద్యోగి బాలాజీ [illegible] పురుషాహంకారం వీటికి మాటికి చూపిస్తున్నా, గ్రాడ్యుయేట్ అయిన భార్య ఝాన్సీ (ఆమని) భర్తకు తలలోనాలుకలా వ్యవహరిస్తుంటుంది. తాపీగా సిగరెట్ కాల్చు కొని పేపర్ చదువు కొనే బాలాజీ, భార్య గమ్మున కూర్చొని వున్నదనే పాటతో ఫ్యాను వేయమని గద్దించే స్వభావి. [illegible] చిల్లర లేదని [illegible] చూడకుండా అరచే అహంభావి. వెంట వెళ్తూ చేయి తెగి రక్తం స్రవిస్తున్నా బాబ్బు [illegible] రకం. అదేమంటే భార్య మూర్ఛగా మూడు గంటలు తప్ప మిగతా సమయాల్లో భాతిగా కూర్చొనే ఘటమని మనసులో స్థిర నిర్ణయం ఏర్పరచుకొని వుంటాడు. అందువల్ల క్యాషియర్‌గా ప్రమోషన్ వచ్చినా ఆ విషయం తనను అభిమానించే భార్యకు చెప్పడు. ఒకప్పటి ప్రేమికుడిగా అన్నట్ట భర్తగా చూపుతున్న తీరాను తలచుకొని ఒకింత బాధపడతాం

10వ పేజీలో

జనవాణి

(3 పేజీ తరువాయి)

మ్యానిఫెస్టో ఎమ్మెల్యేలు, ఎం.పి.లుగా గెల్చి మంత్రులై పోతున్నారు. తమ తలతిక్క నిర్ణయాలతో దేశానికి తీరని నష్టం తెస్తున్నారు. బందిపోటు రాణి ఫూలన్ దేవి కూడా పార్లమెంటుకు ఒకప్పుడు పోటీ చేసింది. ఆమె గెలిచి వుంటే పార్లమెంట్ విలువ ఏమిటి? అందువల్ల ఆ వ్యవస్థను సంస్కరించాలి. పోటీ చేసే వ్యక్తుల వ్యక్తిగత జీవితాన్ని తప్పక పరిశీలించాలి. ఏ పదవికైనా పోటీ చేసేందుకు విద్యార్హతను కొలబద్ద చేయాలి. మేధావులు, విద్యావంతులు, సంఘ శ్రేయోభిలాషులు, శాసన కర్తలు ఈ విషయంలో ఆలోచించాలి.

నెల్లూరు —పి. కోటయ్య

తీరని అశనిపాతం

శ్రీస్వామి చిన్మయానంద అమెరికాలో పరమ పదించారన్న వార్త విని కోట్లాది మంది స్వామి అనుసర భక్తజనులు చలించి పోయారు. ప్రస్తుత రాజకీయ అరాచక రాజకీయ వాతావరణంలో తన ధార్మిక ప్రవచనాలతో ప్రజల మనసులను ప్రభావిత చేస్తున్న యోగి పుంగవుడాయన. ఆధ్యాత్మిక చింతనా పరులకు స్వామి మరణం తీరని అశని పాతం.

నెల్లూరు —గునుపాటి వేణుగోపాల్

బ్రహ్మానంద రెడ్డి పుస్తకావిష్కరణ

క్విట్ ఇండియా స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీ భవన్‌లో ఏర్పాటైన సభలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడిన తీరు చాలా ఆశ్చర్యం కలిగించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ ఏమీ సాధించ లేదన్న అసంతృప్తి తనకు కలుగుతున్నదని, అలా ఏమీ సంతృప్తి కలిగించని విషయాలు మాట్లాడినారు. స్వాతంత్ర్యా నంతరం దేశం సాధించిన ప్రగతిని ముఖ్యంగా ప్రజా రంగంలో నిర్మించిన భారీ పరిశ్రమలు, బ్యారేజీలు, నాగార్జున సాగర్ వంటి బహుళార్థ ప్రాజెక్టులు, బ్యాంకుల జాతీయకరణ, శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన ప్రగతి బహుశా రెడ్డి గారికి కనపడినట్లు లేదు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ లేదన్నారు. ఒక్క భారతదేశంలోనే న్యాయస్థానాల తీర్పులను ప్రభుత్వాలు గౌరవిస్తాయి.

ఆసియా ఖండంలో ఒక్క మన దేశంలోనే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తున్నది. బహుశా తనకు తగిన పదవి ఇవ్వలేదని దుగ్ధతో వృద్ధ నాయకుడు ఈ వాదాలన్నింటికి పాల్పడినట్లుంది? పెద్దాయనకు ఈ ధోరణి తగదు.

కావలి —వి.వి. నరసింహా రావు

శివారెడ్డి హత్య దారుణం

ఆమ్మలమడుగు శాసనసభ్యుడు ఎ. శివారెడ్డిని శాసన సభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే హైదరాబాద్‌లో దారుణంగా చంపడం శోచనీయం. బాంబుల శివారెడ్డిగా ఆయన పేరు గాంచవచ్చు. పరమ కిరాతకుడు కావచ్చు. కాని అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన శాసన సభలో తన ప్రాణాలకు రక్షణ కల్పించమని కన్నీళ్ళు పెట్టుకొన్న 24 గంటల్లో ఆయన్ని చంపడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ హత్యతో ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బ తిన్నది. హత్య తరువాత తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న నిరసన కార్యక్రమం కూడా సినిమా ఫక్కీలో వుండడం దురదృష్టకరం. ఏది ఏమైనా హత్యా రాజకీయాలను ప్రజలు అసహ్యించు కొంటున్నారని ప్రతి పార్టీ వారు తెలిసి కొంటే బాగుంటుంది.

అల్లూరు —దేగిపర్తి సత్యనారాయణ

మైసూరా రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు పంపించింది. ఆయన ఈ ఆదేశాలు అందుకొని స్పెషల్ పోలీస్ బెటాలియన్‌కు చెందిన ఎస్కార్ట్ తెప్పించి రాజధానికి పంపాలట. దాదాపు పద్ధెన ఈ ప్రభుత్వ లాంఛనాలు అమలులోకి వచ్చేందుకు కనీసం వారం రోజులైనా పడుతుంది. ఈలోగా జరగాల్సిన దంతా జరిగి పోయింది. ప్రభుత్వం పైన మచ్చ పడింది. ప్రభుత్వం చొరవ తీసుకొని రాజధానిలోనే తక్షణం శివారెడ్డికి ఎస్కార్ట్ పెట్టి వుంటే ఈ పరిస్థితి వచ్చి వుండేది కాదని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఏమైతేనేం హోంమంత్రికి, హతుడు శివారెడ్డికి మధ్య వున్న తగాదాల ఫలితంగా ఈ హత్య వెనుక మైసూరా రెడ్డి హస్తముందన్న ఆరోపణలు కూడా వచ్చాయి. డాక్టర్ రాజశేఖర రెడ్డి అప్పటికే హోంమంత్రిని ఇంటికి పంపించేందుకు ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపివున్నారు. శివారెడ్డి హత్యను సాకుగా తీసుకొని హోంమంత్రి బర్తరఫ్ విషయమై వై.ఎస్. వర్గీయులు ముఖ్యమంత్రి పై ఒత్తిడి తెచ్చే అవకాశముంది. శాసన సభ సమావేశాల్లో కూడా ప్రతిపక్షీయులు హోంమంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్ పై దృష్టిని కేంద్రీకరించి గలభా చేస్తున్నారు. అలా వుండగా శివారెడ్డి హత్య జరిగిన రోజున తెలుగుదేశం పార్టీ నేత శ్రీ ఎన్టీఆర్ రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేసి సంచలనం సృష్టించారు. హతుడి మృత దేహాన్ని రాజ్‌భవన్ ఎదుట పెట్టి పలువురు ఎమ్మెల్యేలతో ఎన్టీఆర్ సీన్ క్రియేట్ చేశారు. అయితే ఎన్టీఆర్ అధికారంలో వున్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా విషయంలో కూడా సరిగ్గా ఇలానే జరిగిన సంగతి ఎన్టీఆర్ మరచి పోయినట్లున్నారు. వంగవీటి మోహనరంగా హత్యకు ముందు ఆయన కూడా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని రక్షణ కల్పించాలని కోరారు. కానీ ప్రభుత్వం రంగా అభ్యర్థనను పెడచెవిన పెట్టింది. రంగా హత్యకు తెలుగుదేశం ప్రభుత్వం బాధ్యత వహించాలని, అప్పటి హోం మంత్రి కోడెల శివప్రసాద్ రంగా హత్యలో ప్రధాన కుట్రదారుడని రంగా సతీమణి రత్నకుమారి ఆరోపించారు. అదే చరిత్ర శివారెడ్డి విషయంలో ఇప్పుడు పునరావృతమైంది. శివారెడ్డి హత్యలో హోంమినిస్టర్ ప్రధాన కుట్రదారుడని శివారెడ్డి భార్య ఆరోపిస్తున్నారు. రాజకీయాల మాట ఎలా వున్నా శివారెడ్డి హత్యతో రాయలసీమ మరో సారి భగ్గుమంది. శివారెడ్డి అనుయాయులు, ప్రత్యర్థులు తమ బలాన్ని ప్రదర్శించుకొని వున్నట్లు వార్తలందుతున్నాయి. రాయలసీమ నుంచి పుట్టిన ఈ చిచ్చు రాయలసీమకు చెందిన ముఖ్యమంత్రికి అగ్ని పరీక్షగా తయారైంది.

చిత్రసమీక్ష

9 పేజీ తరువాయి

తన్ను ఆతని పై అనుమానం అప్యాయత తగ్గనీయకోడు రూపిస్తే.

క్యారియర్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే మేనేజర్ (తనికెళ్ళ భరణి) కుట్రపాయం వల్ల ఉద్యోగం వదులుకో వల్సి వస్తుంది. అయినా భార్యను కసురుకోక ధైర్యం చెప్పి తిరిగి అప్యాయతగా హత్తుకుంటుంది. కుటుంబం గడవను ఉద్యోగం చేస్తానన్న భార్య చేత అది చేయించను అహం అడ్డం వచ్చినా చివరికి ఒప్పుకొని మిస్టర్ పెళ్ళాం స్థానే మిసెస్ మొగుడుగా ఇంటి బాధ్యతలు స్వీకరిస్తాడు. చిన్ననాటి స్నేహితుడు గోపాలకృష్ణ (నూతన నటుడు ఎవిఎస్) వల్ల ఝాన్సీకి మంచి ఉద్యోగమే వస్తుంది. ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చడంలో ఝాన్సీ విజయం సాధించినా, ఇంటి బాధ్యతల విషయంలో బాలాజీ విఫలమవుతాడు. భర్త పై బ్యాంకులో పర్స్ పెంచమాదము కష్టపడి లక్ష రూపాయలు జమ చేసినా భార్యను అర్థం చేసుకోక విడనాడుతాడు. చివరికి భార్య వల్లే పోయిన ఉద్యోగం తెచ్చుకున్నా మనస్ఫూర్తిగా భార్యను అభినందించలేక పోతాడు.

మధ్య తరగతి కుటుంబాలలో ఉద్యోగం చేసే మహిళలు పడే కష్టాలతో పాటు భర్త మాటి పోటి మాటల వైఖరికి చిత్రంలోని పలు సన్నివేశాలు అద్దం పడుతాయి. స్త్రీ పడే కష్టానికి ఏ విధమైన విలకట్టు గలమన్న ఆలోచనను స్ఫురణకు తెస్తాయి. స్త్రీకి తన భర్తను మనస్సులో ఎంత ప్రేమికుడిగానే ప్రతిష్ఠించు కొనే విశాల హృదయమున్నా మగవాడిలో ఆ ధోరణి లేదనే విషయం నిరూపణ అయ్యే సీన్ ఆకట్టుకొం టుంది. మిసెస్ మొగుడుగా మారిన బాలాజీ రేడియో వింటూ కూతురుకి జడ వేసే సీన్ కడుపార నవ్వుకొనేలా చేస్తుంది. ఆడవారికి పుట్టింది మొదలు గిట్ట వరకున్న 5 ఉద్యోగాల వివరణ రచయిత మొదటులో మొలచిన సరికొత్త ఆలోచన.

ఆర్మీర — వేటూరి పాటలు స్వాగతం ఆదవారి పిలిచి ముగ్గాయి, 'అతిగ వద్దు అయ్య గారికి అడవాళ్ల తప్పు ఏమిటి' 'నమ్మరాద వలీ మగవారిని' పాటల్లో ప్రశ్నించే భావార్థం బాగుంది. పున్నా, కిరవాణి బాణీలందుకే మూగబోయాయి. ఆర్ట్, రాజా కెమెరా, కె.ఎస్. రాజా ఎడిటింగ్ చిత్రానికి ప్రాణం పోశాయి. నటీనటుల్లో రాజేంద్ర ప్రసాద్ పాత్రను మంచివిళ్ళ ప్రాయంగా పోషించాడు. హీరోయిన్ ఆమని ప్రతి సీన్‌లోనూ బాపు బొమ్మలా కనిపిస్తుంది. ఇంత వరకు నటనకు అస్కారం లేని పాత్రల్లో నటించిన ఆమె తనలో చక్కని నటి దాగుందని నిరూపించింది. నూతన నటుడు ఎవిఎస్ మేనరిజం డైలాగ్స్ కడుపు చెక్క లయ్యేలా నవ్విస్తాయి. హాస్యనటుడిగా ఎవిఎస్‌కు మంచి భవిష్యత్ వుంది. ఇతర పాత్రల్లో ధర్మవరపు సుబ్రమణ్యం, ఎ.బి.కె. ప్రసాద్, సుందరం, మాస్టర్ అనురాధ, పురయిల కుంటే చక్కని నటనను రాబట్టిన దర్శకుడు బాపును, వినుగులిని స్క్రీన్‌ప్లే రాసిన రమణను అభినందించక తప్పదు.

సినిమా

9 పేజీ తరువాయి

రావు, ప్రదీప్‌శక్తి, మల్లికార్జునరావు, ధర్మవరపు సుబ్రమణ్యం, డిస్కో శాంతి, గెస్టుగా బ్రహ్మానందం నటిస్తున్నారు. రేలంగి నరసింహారావు దర్శకుడు గనుక ఇదొక హాస్యచిత్రమని ఊహించుకోవచ్చు.

ఒకే తరహా వినోదపు పన్ను

చలన చిత్రాలలో వినోదపు పన్ను ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంది. అలా కాక దేశమంతటా ఒకే తీరులో ఉండాలని, ఆగస్టు15 లోగా ఈ మార్పు జరగకపోతే థియేటర్ల వద్ద వసూలయ్యే సొమ్ములోనుంచి వినోదపు పన్నును ప్రభుత్వ ఖజానాలో 'జమ' చేయడం నిలిపి వేస్తామని ఫిలిమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కొత్త రీతిలో తమ నిరసనను వ్యక్తం చేయమన్నట్లు ప్రకటించింది. ఈ నిరసనలో 13 వేల మంది ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నారు.

ఉత్తరక్రియలు

నేదురుమల్లి విజయభాస్కర రెడ్డి

వాకాడు విద్యా సంస్థల జనకుడు, 'దీనబంధు' 'పద్మశ్రీ' నేదురుమల్లి బాలకృష్ణా రెడ్డి గారి కుమారుడు, మా అన్న గారైన

నేదురుమల్లి విజయభాస్కర రెడ్డి గారు

6-8-93 శుక్రవారం స్వర్గస్థులైనారు. 17.8.93 మంగళవారం రాత్రి శిలాప్రతిష్ఠ, 18.8.93 బుధవారం ఎత్తురేవు వాకాడులో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఇట్లు
నేదురుమల్లి హేమకుమార్ రెడ్డి
వాకాడు

నెల్లూరు సంగతులు

2 పేజీ తరువాయి

ఆగస్టు 7 వతేది నుండి 17 వరకు [illegible] ద్వారా [illegible] జరుగుతున్నాయి. [illegible] లోని [illegible] [illegible] లో [illegible] పొందిన ఆచార్య [illegible] స్వామి [illegible] [illegible] పుణ్యాహవచనములు [illegible] [illegible] రామాయణ [illegible] భారతం, భాగవతం, భగవద్గీతలను రచించినది వ్యాసుడైనా మూడు గ్రంథాలలో కృష్ణతత్వాన్ని చిన్న తీరులలో చెప్పాడు. భారతంలో కృష్ణ భగవానుడు ప్రధాన పాత్ర గాని కర్తగాదు. భాగవతంలో లీలా

మానవుడినిగానే వుంటాను

బెజవాడ గోపాలరెడ్డి

స్వర్గము స్వర్గమని
కలవరిస్తుంటారు
ఇహమును వీడి పరమును
వెదకేవారు
ఇహము హేయమని
పరము ఉన్నతమని
ధర్మోపదేశము చేస్తుంటారు
అక్కడ లేనిది అక్కడ లభ్యమని
సుఖములేకాని, దుఃఖములులేవని
వెలుగులేగాని, చీకట్లు లేవని
అంతా నిత్య వైభోగమని
చిరంతన శాంతియని
ప్రేరేపిస్తుంటారు
అసలు విషయము ఎవరికి
ఎరుకలేదు
అంతా ఊహాగానమే.
కల్పనా జనితము
వాళ్ల శాస్త్రాల ప్రకారమే
వారు అమరులు, అనిమేషులు
చావు లేదు, రెప్పపాటు లేదు,
చావు లేకుంటే జీవితము
సాగుతూనే ఉండాలి.
నడుస్తూనే ఉండాలి, విసుగు
పుట్టించే పరిణామము
రెప్పపాటు లేదు, అంటే
కళ్లు తెరచే ఉండాలి,
తెరచిన కళ్లతో నిద్రపోలేము
నిద్రలేని, నిద్రపోని వారని అర్థం
నిద్ర సుఖము తెలియని వారు
నిద్రమైమరపుకు దూరమైన వారు
సూక్ష్మకాలమరణమే నిద్ర,
మరణ, నిద్ర సంపద వంచితులు
నిద్ర స్వప్నము
స్వప్న హేలావిలాసాలు
వినోద చర్యలు, శృంగార
కటాక్షాలు
మధుమందస్మితులు,
అపరిచయ సామగ్రి
నిద్రలేకుంటే, కలల విషయం
ఏమిటి !
వర్షప్రాప్తయుగళ సామ్రాజ్యానికి
దూరమైనారు.
రంభా, మేనక సురవేశ్యలున్నా
రంటారేమో
దేవతలు అనుభవించేది దేహ
సౌందర్యాన్నే
దేహ స్పర్శలు లేవు, ఆశ్లేషాలు,
చుంబనాలు లేవు
అంతకూ నిద్రలేదు, కలలు లేవు,
చావు లేదు, సంసార సుఖము
లేదు
ఉన్నది కల్పవృక్ష సారాయగు
అమృత పానము
కామధేను, వన విహారము
నిద్రలేక బడలిన శరీరాలు
పినిలేకకల్పవృక్షచ్ఛాయాశయనాలు
ఆకాశ గంగా శీకరసిక్తాలు
ఐరావత ఘీంకార శబ్దాలు
రంభా, ఊర్వశుల
గుణమందగమనాలు
ఇంద్రుని హార్దరహిత హాసాలు
అది స్వర్గ కమణా భరిత దీన
స్థితి
దూరపు కొండలు నునుపు
మరి ఎందుకు స్వర్గమంటే ఉబ్బి
మా భూలోకాన్ని ఈసడిస్తావు?
ముక్కు మూసుకొని పైకి
చూస్తావు?
వద్దు బాబు, మీ స్వర్గము
మీ దేవేంద్రుని కొలువులు.
కల్పవృక్ష కామధేనువులు
సురవేశ్యల ముఖసౌందర్యాలు
అమృతపానాలు, అనిమేషత్వాలు
మానవుని గానే వుంటాను
సకల రసాలు అనుభవిస్తూ
వర్ణకళలు ఉపాసిస్తూ
స్వప్నాలు చూస్తూ
నిద్రపొయ్యేమానవునిగానేఉంటాను.

తెలుగు వెలుగుల పుణ్యపేటి పోతన

కవి పోతన జయంతి సభ 8 తేది టౌన్‌హాల్‌లో వర్ధమాన సమాజం ఆధ్వర్యాన ఘనంగా జరిగింది. అధ్యక్షత వహించిన శ్రీ ఇలపావులూరి కాశీశ్వర రావు గారు – పోతన కవితా వైభవాన్ని చెప్పడానికి మాటలు చాలవు. పోతన పద్యమెరుగని ఆంధ్ర పౌరుడెవరైనా వుంటే అదృష్టం పడాలన్నారు. ముఖ్యోపన్యాసకులు శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ మానవ రూపధారి; భగవద్గీతలో జీవేశ్వరుల బంధాన్ని, కర్తవ్యాన్ని బోధించాడు. వ్యాస హృదయం తెలిసిన వాడు కనుకనే పోతన "అచ్చమైగా కలకంఠ అచ్చులు పోత పోసినట్లు" భాగవతాన్ని తీర్చిదిద్దాడు. శౌరి వరించిన దారిద్ర్యపు రుచి నెరిగిన పోతన తెలుగుల పుణ్య పేటిగా భాగవతాన్ని తీర్చిదిద్దాడన్నారాయన.

అధ్యక్ష, ఉపన్యాసకులను పోతన జయంతి సభ పోషకులు శ్రీ పంచాక్షరాల కాసాని రామయ్య నూతన వస్త్రాలతో సన్మానించారు. సభారంభంలో ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల

[illegible] విద్యార్థులు [illegible] కీర్తనలాలపించారు. స్వాగత, వందన సమర్పణ భాధ్యత వరా సుబ్బారావుగా సమాజం కార్యదర్శి వి. వహించారట గాదిది!

మార్కెట్ యార్డ్‌లో మిర్చి కొనుగోలు

11 తేది నుండి నెల్లూరు మార్కెట్ యార్డ్‌లో మిర్చికొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో మిర్చి పండించిన రైతులు గుంటూరు, ఒంగోలు, మార్కెట్ యార్డ్‌లలో అమ్ముకొనేందుకు పడుతున్న కష్టాలను ఎమ్మెల్యే జె.కె. రెడ్డి ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రంలో వివరించిన తర్వాత ఈ ఏర్పాటు జరిగింది. మార్క్ ఫెడ్ మిర్చి కొనుగోలు చేస్తుంది. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జె.కె.కు థ్యాంక్స్ చెప్పండి!

ఉదాత్తలక్ష్యం

(5 వపేజి తరువాయి)

నిర్ణయాన్ని గర్తిస్తూ కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ 7 తేది నిరసన కార్యక్రమం చేపట్టింది. సాయంత్రం టౌన్‌లోని ఆసుపత్రుల న్నింటినీ మూసిన డాక్టర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో వాణీ శంకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఖమ్మం నుండి వచ్చిన డాక్టర్ ఎస్. అప్పారావు, ఒంగోలు డాక్టర్ ఎన్. రాఘవ రావు చట్టం వల్ల రోగికి డాక్టర్‌కు మధ్య సంబంధాలు దెబ్బ తినేతీరును సవివరంగా చెప్పారు. కార్యక్రమానికి కావలి ఐ.ఎం.ఎ శాఖ కార్యదర్శి డాక్టర్ పి. వెంకటరెడ్డి నాయకత్వం వహించారు.

మొగళ్ళూరులో రమణాశ్రమం

పొదలకూరు మండలం మొగళ్ళూరులో శ్రీ రమణ మహర్షుల ఆశ్రమాన్ని 15 తేది తిరువణ్ణామలై ఆశ్రమ అధ్యక్షులు శ్రీ సుందర రమణన్ ప్రారంభిస్తారు. వేద పండితులు శ్రీ పిడూరు వీరయ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జొంగునూరు గీతా శ్రమాధిపతి శ్రీ ఆనందస్వామి పతాక ఆవిష్కరణ చేస్తారు. శ్రీ శివానంద స్వామి, శ్రీ కృష్ణచైతన్య స్వామి ధార్మిక ఉపన్యాసాలు చేస్తారు. చెన్నూరు సుబ్బరామ రెడ్డి బృందం భజన, లలితా నగర్ నరసింహా రెడ్డి భాగవత ప్రవచన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు శ్రీ రమణ సత్సంగ బృందం సభ్యులు తెలుపుతున్నారు.

స్వాతంత్ర్య సమర యోధుల సంఘ సమావేశం

జిల్లా స్వాతంత్ర్య యోధుల సంఘ కార్యవర్గ సమావేశం 4 తేది సంఘ అధ్యక్షుడు ఆర్. దేవదానం అధ్యక్షతన నెల్లూరులో జరిగింది. స్వాతంత్ర్య సమర యోధులను అనుక్షణం ప్రోత్సహించిన గాంధేయవాది 'జమీన్‌రైతు' మేనేజింగ్ ఎడిటర్ శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి అకాల మరణం తీరని లోటుగా పలువురు వక్తలు పేర్కొంటున్నారు. మరో సమర యోధులు శ్రీ మాచర్ల హనుమంత రావు మరణం పట్ల సమావేశం సంతాపాన్ని తెలిపి

తెలుగు వివిధాల [illegible] పాడించారు.

సందవరం పోస్టాఫీసులో మనియార్డర్ల స్వాహా

కొంగలు, దొంగలు వాళ్లు పంచుకొన్నట్లు పోస్టుమాస్టర్ పోస్టుమాస్టర్ కలిసి మెక్కిపారు మండలం సందవరం గ్రామంలో మనియార్డర్లు స్వాహా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మద్రాసులో వుంటున్న సందవరం గ్రామస్థుడు షేక్ సత్తార్ సాహెబ్ తన భార్యకు అక్కడి నుండి 600 రూపాయలు పంపేవాడు మనియార్డరు చేసాడట. మరో నెల తరువాత స్వగ్రామానికి వచ్చి మాటల సందర్భంగా ఎం.ఓ. సంగతి ప్రస్తావించడంతో భార్య అది తనకు చేరలేదన్నదట. అసలు విషయం తెలుసు కొనేందుకు సత్తార్ రశీదుతో సహా పోస్టాఫీసుకు పోగా ఎక్కడ గుట్టు రట్టవుతుందోనని ఆ డబ్బును పోస్టుమాస్టర్ ఇచ్చివేసాడట. ఇంకా అలా మరో వ్యక్తి పంపిన 1500రూపాయలు కూడా స్వంత వాడకం కింద వాడేసుకున్నాడట పోస్టుమాస్టర్ మెట్టు దిగ్గిన గ్రామస్థులు కలా ఎవరనుకుంటారని పోస్టల్ సిబ్బంది వాడి వాడి తొంగిచూస్తున్నారు. మరి విచారణేమీ లేకపోగా దీనిపై ఫిర్యాదు చేయా లన్నా అధికారులు పట్టించుకోరా? [illegible] కాలం వాటికెందుకో తపాలా శాఖలో వేసిన పుత్రరాలు [illegible] పుట్టిన తరువాత గమ్యం చేరినట్లు దర్యాప్తు చేస్తున్నారు వారు!

జమీన్‌రైతు
సంవత్సర చందా రు 100/-
6 నెలలకు రు 50/-
విడిప్రతి - రు 2.00

ఉత్తరక్రియలు



మా తల్లి

మారంరెడ్డి శ్రీదేవమ్మ గారు

8.8.1993 తేది ఆదివారం స్వర్గస్థులైనారు

వారి కర్మకృతువులు

18.8.1993 తేది బుధవారము శిలాప్రతిష్ఠ

19.8.1993 తేది బేస్తవారము శిలోద్వాసన

మద్రాసులో మా స్వగృహమున
(నం. 37, ఎజియం అవెన్యూ, మద్రాసు - 28) జరుగును.

వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

ఎమ్. రామరాఘవ రెడ్డి
(సవేరా హోటల్ డైరక్టరు)

డా. డి. ఇందిరమ్మ
డా. డి. చంద్రమోహన రెడ్డి

మద్రాసు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.